RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 324 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 20 ఫిబ్రవరి 2025 | వెల : 4/-

## రేషన్ కార్డుల పంపిణీకి కసరత్తు

- పలు డిజైన్‌లను సిఎంకు చూపించిన అధికారులు
- ఈ కార్డుల కోసం షార్ట్ టెండర్లను పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధం
- కార్డుల పంపిణీపై వేగం పెంచిన ప్రభుత్వం

### ఏటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీకి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. కొత్త దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసిన వారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ద్వారా దాదాపు కోటి రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నది. కొత్తగా అందించనున్న రేషన్ కార్డులు పోస్ట్‌కార్డు సైజులో ఉండేలా రూపొందిస్తున్నారు. కార్డుపై ప్రభుత్వ లోగోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలు ఉండే అవకాశం ఉంది. రేషన్ షాపు నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, అడ్రస్ తదితర సమాచారంతోపాటు, ఆధునిక సాంకేతికతగా బార్ కోడ్ లేదా క్యూఆర్ కోడ్ పొందుపరిచే యోచనలో ఉన్నారు.రేషన్ షాపుల్లో బార్ కోడ్ స్కానింగ్, బయోమెట్రిక్ విధానం ద్వారా నిత్యావసర సరఫరా సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ విధానం అమలులోకి వస్తే పారదర్శకత పెరిగి, అనర్హులకు రేషన్ సరఫరా నివారించేందుకు వీలవుతుంది.ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుమీద అందజేస్తోంది. అదే విధంగా, రేషన్ కార్డులను కూడా గృహిణి పేరుమీద జారీ చేయాలని నిర్ణయించింది. ఈ చర్య ద్వారా కుటుంబాలకు సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు.కుటుంబ ఫొటోలను కార్డుపై అద్దాలా? వద్దా? అనే అంశంపై చర్చలు జరిగాయి. తరచుగా కుటుంబ సభ్యుల్లో మార్పులు జరిగే అవకాశాన్ని - మిగతా3లో




## కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి

- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుడదు
- కృష్ణా జలాల వినియోగం పర్యవేక్షణకు టెలీమెట్రీని ఏర్పాటు చేయాలి
- మేడిగడ్డపై విచారణనువేగంగా పూర్తిచేయాలి
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వాలి
- రాష్ట్రంలోని అన్ని ప్రధాన, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల పూడికతీత ఖర్చులను కేంద్రమే భరించాలి
- జలమంత్రుల సమావేశంలో నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్

కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని నీటి పారుద ల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. మూసీ నది, నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జలశక్తి మంత్రిత్వ శాఖ ఉదయపూర్‌లో నిర్వహించిన 2వ అఖిల భారత రాష్ట్ర జల మం త్రుల సమావేశం 2025లో - మిగతా3లో

## భవిష్యత్తులో కాంగ్రెస్ మళ్లీ గెలవదు

- తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయం
- ఈసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా
- ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన బీఆర్ఎస్‌కు ఏమీ కాదు
- ముఖ్యమంత్రిపై ఇంత త్వరగా వ్యతిరేకత వస్తుందని ఊహించలేదు
- తెలంగాణ ప్రజల కోసం బీఆర్ఎస్ మాత్రమే పోరాడగలదు
- తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసు
- కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న కేసీఆర్
- ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం




హైదరాబాద్

తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం తథ్యమని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మనం తప్పకుండా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన బీఆర్ఎస్‌కు ఏమీ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని ఆయన ఉద్ఘాటించారు. గత గాయాల నుండి కోలుకున్న తెలంగాణను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే స్థితికి తీసుకువెళు తోందని విమర్శించారు. తెలంగాణ మరోసారి దోపిడీ, వలసదారుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ ప్రజల శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమని కేసీఆర్ పునరుద్ఘాటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుత ఈ ముఖ్యమంత్రిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇంత త్వరగా ఆయనపై వ్యతిరేకత వస్తుందని ఊహించలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసని, వారి కోసం మన పార్టీ మాత్రమే పోరాడగలదని ఆ పార్టీ అధినేత, - మిగతా3లో




## ప్రకటన కంపెనీల ఆగడాలకు 'మాడా' చెక్

- ప్రకటనదారులకు వాటిని అద్దెకివ్వాలని భావిస్తున్న మాడా
- ఖర్చుల తగ్గింపు కోసం నిబంధనలను పక్కనపెడుతున్న కంపెనీలు
- సరైన పునాది, ఇనుప చానెల్స్ లేకుండా హోర్డింగుల నిర్మాణం
- మాడా నిర్ణయంతో కంపెనీల ఇష్టారాజ్యానికి బ్రేకులు
- త్వరలో ముంబైవ్యాప్తంగా సొంత స్థలాల్లో స్వయంగా హోర్డింగుల నిర్మాణం



## తాగునీటి వ్యవస్థ స్థిరీకరణకు నిధులు మంజూరు చేయండి

- నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదు
- అది మానవాళి మనుగడకు జీవనాధారం
- స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు
- ఆ హక్కుని కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వాలదే
- వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో తాగు నీటి కొరతను తీర్చేందుకు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలి
- జలశక్తి సదస్సులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

న్యూఢిల్లీ

తెలంగాణలోని తాగునీటి వ్యవస్థ స్థిరీకరణ కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీతి ఆయోగ్ గతంలో సిఫార్సు చేసిన విధంగా కనీసం రూ.16 వేల కోట్లను మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఏటా తాగు నీటి అవసరాల కోసం తెలంగాణ ప్రభుత్వం సుమారు రూ. 5 వేల కోట్లను వెచ్చిస్తుందని - మిగతా3లో

## మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే



- 'కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేసాం
- కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదు.
- ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా ,మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం.
- కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి

హైదరాబాద్

బీఆర్ఎస్ శ్రేణులు వాస్తవాలు మాట్లాడుతుంటే.. అవి జీర్ణించుకోలేని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పార్టీ పని అయిపోయిందంటూ వ్యతిరేక ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపైన కేసీఆర్ మండిపడ్డారు. 'ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందగానే పార్టీ పని అయిపోందని మన పార్టీ నేతలే ప్రచారం చేశారు. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ - మిగతా3లో



## రాష్ట్రాలకు వరద సాయం నిధులు

- 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదం
- 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులపై సాయంపై నిర్ణయం
- ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయింపు

# ప్రకటన కంపెనీల ఆగడాలకు 'మాడా' చెక్

**దాదర్:** ముంబైవ్యాప్తంగా ఖాళీస్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని అద్దెకివ్వాలని మహారాష్ట్ర హౌసింగ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (మాడా) నిర్ణయించింది. త్వరలోనే ఈ నిర్ణయానికి ఆమోదముద్ర వేయనుంది. ముంబైసహా ఉప నగరాలలో అనేక చోట్ల మాడాకు సొంత స్థలాలున్నాయి. వీటిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని ప్రకటనల కంపెనీలకు అద్దెకు ఇవ్వనుంది. ఇప్పటికే బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) తమ సొంత స్థలాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రకటనల కంపెనీలకు అనుమతినిచ్చింది. వీటి ద్వారా ఏటా కొన్ని కోట్ల రూపాయలు అదనంగా అర్జిస్తోంది. ఇదే తరహాలో మాడా హోర్డింగులు నిర్మించి అద్దెకు ఇవ్వాలని భావిస్తోంది.

**హోర్డింగులపై ప్రత్యేక సర్వే...**

గతేడాది వర్షా కాలంలో ఘాట్కోపర్‌లోని చడ్డా నగర్‌లో 80/80 అడుగుల భారీ హోర్డింగ్ పక్కనే ఉన్న పెట్రోల్ బంకుపై కూలింది. ఈ ఘటనలో సుమారు 14 మంది చనిపోగా 60పైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో అప్రమత్తమైన మాడా తమ సొంత స్థలాల్లో ఏర్పాటుచేసిన హోర్డింగులపై సర్వే చేపట్టి వాటి స్థితి గతులను పరిశీలించింది. ఈ సర్వేలో మొత్తం 62 భారీ హోర్డింగులకు గానూ 50 హోర్డింగులకు మాత్రమే నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఉందని తేలింది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన మిగిలిన 12 హోర్డింగులను నేలమట్టం చేసింది.నిబంధనల ప్రకారం కంపెనీలు హోర్డింగులు ఏర్పాటు చేసే ముందు బీఎంసీ నుంచి కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ఆ తరువాత స్థలం యజమానిగా మాడా నుంచి ఎన్‌ఓసీ తీసుకోవల్సి ఉంటుంది. కానీ హోర్డింగుల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో




కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీ హోర్డింగుల ఏర్పాటుకు పటిష్టమైన పునాది, బేస్‌మెంట్, ఇనుప చానెళ్లు తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే అవి గాలివేగాన్ని తట్టుకుని నిలబడగలుగుతాయి. అయితే కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు ఖర్చుల తగ్గింపుకోసం నామమాత్రంగా పునాదులు తవ్వి హోర్డింగులు నిర్మించి ప్రకటనల కంపెనీలకు లీజుకు ఇస్తున్నారు. ఇలాంటి హోర్డింగులు వర్షాకాలంలో వేగంగా వీచే గాలుల తాకిడికి తట్టుకోలేక నేల కూలుతున్నాయి. ఫలితంగా భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంటోంది. ఘాట్కోపర్‌లో గతేడాది జరిగిన హోర్డింగ్ ప్రమాదానికి ఇదే ప్రధాన కారణమని తేలింది. అనుమతి 40/40 అడుగులకు తీసుకుని రెట్టింపు సైజ్( 80/80)హోర్డింగును ఏర్పాటుచేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తమ సొంత స్థలాల్లో స్వయంగా పటిష్టమైన పునాదులతో, బేస్‌మెంట్‌తో హోర్డింగుల ఇనుప చానెళ్లు నిర్మించి అద్దెకివ్వాలని మాడా భావించింది.

## ప్రయాగ్‌రాజ్ గంగా, యమునా నదీ జలాల్లో

# ప్రమాదకరస్థాయిలో బ్యాక్టీరియా

**కలరా, టైఫాయిడ్ వంటి భయంకర వ్యాధుల ముప్పు**

**100 మిల్లీలీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్**

**బ్యాక్టీరియాను గుర్తించిన సిపిసిబి**

**న్యూఢిల్లీ :** ప్రయాగ్‌రాజ్ లోని గంగా, యమునా న దీ జలాల్లో మహా కుంభమేళా సందర్భంగా కొన్ని కో ట్ల మంది స్నానాలు ఆచరించడంతో మానవ, జంతు మల విసర్జనాల సంబంధమైన కోలీఫామ్ బ్యాక్టీరి యా విపరీతంగా వ్యాపించించడం ఆందోళన కలిగిస్తోంది. ఈమేరకు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు కేం ద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక సమర్పించింది. గంగా యమునా జలాల్లో అత్యధికంగా కోలీఫామ్ బ్యాక్టీరియా విస్తరించడంతో స్నానాలకు కావలసిన ప్రమాణాలు లేవని వెల్లడించింది. ఫిబ్రవరి 3న సమర్పించిన ఈ నివేదికలో ప్రయాగ్‌రాజ్ లోని సంగం వద్ద వివిధ పాయింట్ల వద్ద , ముఖ్యంగా షా హిస్నాన్ వద్ద కోలీ బ్యాక్టీరియా అత్యధికంగా ఉందని పేర్కొంది. నీటి నాణ్యత గురించి వివరిస్తూ ఒక 100 మిల్లీ లీటర్ల నీటిలో 2500 కోలీఫామ్ బ్యాక్టీరియాలున్నా ఆ నీరు స్నానానికి యోగ్యమైనదేనని,అంత కు మించి ఉంటే చర్మసంబంధ వ్యాధులు వస్తాయని నివేదిక వెల్లడించింది. అయితే ఫిబ్రవరి 4న సిపిసిబి నమోదు చేసిన వివరాల ప్రకారం గంగానదిలో శాస్త్రి బ్రిడ్జి ముందు 100 మిల్లీ లీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు వరకు ఉండగా, సంగం వద్ద 7900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు కనిపించాయన నివేదిక వివరించింది. సంగం ప్రదేశానికి 2 కిమీ ముందుగా గంగా నదిపై శాస్త్రి బ్రిడ్జి ఉంది. సంగం వద్ద గంగానదితో కలిసే ముందు యమునా నదిలో పాత నైని బ్రిడ్జి వద్ద 100 మిల్లీ లీటర్ల నీటిలో 4900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు బయట పడ్డాయి. షాహిస్నాన్ ఆచరించే రోజుల్లో ఒకటైన బసంత్ పంచమి నాడు ఈ డేటాను సేకరించారు. ఫిబ్రవరి 3న బసం త్ పంచమి వచ్చింది.కోలీఫామ్ బ్యాక్టీరియా వల్ల అస్వస్థత



కలగకపోయినప్పటికీ, మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్‌లు, లేదా ఏకకణ సూక్ష్మజీవులు (ప్రోటోజోవా) తదితర హానికరమైన క్రిములు కారణంగా కలరా, టైఫాయిడ్, అతిసారం, హెపటిటిస్, జియార్‌డైయాసిస్, గినియా క్రిములు, సిస్టోసొమియాసిస్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఈ విధమైన జలకాలుష్యంతో అనారోగ్య పరిస్థితులు దాపురించడమే కాకుండా, తాగడానికి, స్నానం చేయడానికి ఏమాత్రం పనికిరానివిగా నీళ్లు తయారవుతాయి. రైతులు కూడా ఈ జలాలనే తమ సాగుకు ఉపయోగించడం వ్యాధులకు దారి తీస్తోందని న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ హెచ్చరించింది. వ్యర్థ జలాల ప్రక్షాళన సరిగ్గా లేకపోవడం బ్యాక్టీరియా స్థాయిలు పెరిగిపోయి, రైతుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో 1990 లో నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. మల పరీక్షలో కొంకిపురుగులు 41.7 శాతం, నులిపురుగులు 29.2 శాతం, ట్రైచూరియాసిస్ అనే పేగులకు సంక్రమించే పెద్ద నులిపురుగులు 16.7 శాతం, జియార్డియా అనే చిన్న పేగుల్లో వ్యాపించే నులిపురుగులు 33.3 శాతం ఉన్నట్టు తేలింది. దీనికి తోడు చర్మ వ్యాధులు 42.5 శాతం వరకు వ్యాపిస్తుంటాయని అధ్యయనం హెచ్చరించింది.

## 'బాహుబలి' ఫిరంగి ధ్వంసం చేసిన అతి చిన్న డ్రోన్..

# రూ.33 కోట్లు బూడిదపాలు!

రష్యాకు అత్యంత శక్తివంతమైన M-78 కోక్సాన్ ఫిరంగిని ఉత్తర కొరియా ఇచ్చింది. దీనిని శక్తివంతమైన ఫిరంగిగా పరిగణిస్తారు. కానీ ఒక చిన్న డ్రోన్ ఈ ఫిరంగిని నాశనం చేసింది. ఇది కిమ్ జోంగ్ ఉన్‌కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు యుద్ధం కోసం ఇచ్చిన అత్యంత ఖరీదైన ఫిరంగిని ఉక్రెయిన్‌కు చెందిన ఒక సాధారణ డ్రోన్ ధ్వంసం చేసింది. ఆసక్తికరంగా, ఉత్తర కొరియాకు చెందిన ఈ ఫిరంగి ప్రపంచంలోని అత్యంత బలమైన ఫిరంగులలో ఒకటిగా పరిగణిస్తారు. న్యూస్ వాయిస్ ఆఫ్ ఉక్రెయిన్ ప్రకారం, ఉత్తర కొరియాకు చెందిన %వీ%-1978 కోక్సాన్ ఫిరంగి ఉక్రేనియన్ సైన్యం ఉద్రిక్తతను పెంచుతోంది. దీనిని ఇప్పుడు ఉక్రేనియన్ డాన్ ఓబ్లాస్ట్‌లో నాశనం చేసింది. అక్టోబర్ 2024లో, రష్యా ఈ ఫిరంగిని తన నౌకాదళంలో చేర్చుకుంది. 1978లో, ఉత్తర కొరియా %వీ%-కోక్సన్ ఫిరంగిని తయారు చేసింది. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. ఈ ఫిరంగిని ఉత్తర కొరియాలో అత్యంత ముఖ్యమైన ఫిరంగిగా పరిగణిస్తారు. ఈ ఉత్తర కొరియా



ఫిరంగిని ఆపరేట్ చేయడానికి, 8 మంది అవసరం. ఈ ఫిరంగి ప్రతి 5 నిమిషాలకు రెండు గుండ్లు పేల్చగలదు. ఆర్టిలరీ గన్ అసలు వెర్షన్ చైనీస్ టైప్ 59 ట్యాంక్ ఛాసిస్‌ను ఉపయోగించింది. అయితే, ఈ ఫిరంగి ఖరీదు రూ. 33 కోట్లు. అయితే, ఉత్తర కొరియా దీనిని బహుమతిగా ఇచ్చిందా లేదా రష్యాకు విక్రయించిందా అనేది వెల్లడించలేకపోయింది. రష్యా తన ఫిరంగి వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ఈ ఫిరంగిని ఉపయోగించడం ప్రారంభించింది. ఇదిలావుంటే, ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, దాదాపు 3 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో 21,000 కంటే ఎక్కువ రష్యన్ %ూాఖీఎ%లు ధ్వంసమయ్యాయి. అదేవిధంగా, ఉక్రెయిన్ రష్యాకు చెందిన 10,120 ఫిరంగులను. 23,343 ఫిరంగి వ్యవస్థలను ధ్వంసం చేసింది. ఈ యుద్ధంలో 8 లక్షల 60 వేలకు పైగా రష్యన్ సైనికులు మరణించారు. 331 హెలికాప్టర్లు, 370 విమానాలు కూడా ధ్వంసమయ్యాయి. ఒక రష్యన్ జలాంతర్గామి కూడా యుద్ధంలో పూర్తిగా ధ్వంసమైంది. మరోవైపు, అమెరికా, జర్మనీతో సహా చాలా యూరోపియన్ దేశాల నుండి ఉక్రెయిన్ ఆయుధాలను పొందుతోంది. ఇంతలో, ఉత్తర కొరియా, చైనా రష్యాకు సహాయం చేస్తున్నాయి.

## సిలికాన్ సిటీలో దాహం కేకలు

**బెంగళూరు :** ఎండా కాలం రాక ముందే బెంగళూరు తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. వాటర్ ట్యాంకర్ రేటు రూ. 750 నుంచి 1200కి పెంచింది కర్నాటక సర్కార్. ఇక ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ అయితే..రూ. 6 వేలు వసూలు చేస్తున్నారు. దూరం పెరిగితే రేటు భారం మరింత పెరిగిపోతోంది. ఇక నగరంలో తాగునీటి వాడకంపై ఆంక్షలు విధించారు. వాటిని ఉల్లంఘిస్తే పెనాల్టీ వేస్తున్నారు. ఆ తప్పును రిపీట్ చేస్తే?డబుల్ పెనాల్టీలతో వాయిస్తున్నారు. చుక్క నీటిని కూడా ఒడిసి పట్టుకుని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచిస్తోంది కర్నాటక సర్కార్.వేసవి వచ్చేసరికి బెంగళూరులో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటిని పొదుపు చేసే చర్యల్లో భాగంగా బెంగళూరు జలమండలి సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వాహనాలను శుభ్రం చేసేందుకు, గార్డెనింగ్ కోసం, రోడ్లు-భవన నిర్మాణ పనులకు తాగునీటిని వినియోగించినా? సినిమా థియేటర్లు, మాల్స్‌లో ఇతర అవసరాలకు వాడినా జరిమానా తప్పదని ఉత్తర్వుల్లో హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి వాటర్ బోర్డ్ చట్టంలోని సెక్షన్ 109 ప్రకారం జరిమానా విధిస్తారు. పదేపదే అదే తప్పు చేస్తే మరో రూ.5 వేలు అదనంగా జరిమానా పడుతుంది అని సిటీ వాటర్ బోర్డు స్పష్టం చేసింది.ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయి. ఇక మార్చి వస్తే?మూర్ఛ పోయే రేంజ్‌లో ఎండలు దంచి కొడతాయి. ఇక మే, జూన్ నెలల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఇప్పటికే బెంగళూరులో తాగు నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఇక గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాగేందుకు సరిపడా నీరు లేక సిలికాన్ సిటీ వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని కర్ణాటక సర్కార్ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. తాగునీటిని వృథా చేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది.మంగళవారం నాడు బెంగళూరులో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఈమధ్య కాలంలో వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయినట్లు సిటీ వాటర్ బోర్డు తెలిపింది. రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని సూచించింది.గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో?నగర ప్రజలు నిలువు దోపిడీకి గురయ్యారు. అప్పట్లో నగరం రోజుకు 300 నుంచి 500 మిలియన్ లీటర్ల మంచినీటి కొరతను ఎదుర్కొంది. ఇదే అదునుగా చూసుకుని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ఓనర్లు దోపిడీకి పాల్పడ్డారు. ట్యాంకు నీటికి రూ.వేలల్లో ఛార్జ్ చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాబోయే వేసవిలో తీవ్ర తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని బెంగళూరు వాసులు, ఇప్పట్నించే బెంగ పెట్టుకుంటున్నారు.

## రాష్ట్రాలకు వరద సాయం నిధులు



**న్యూఢిల్లీ :** గత ఏడాది సంభవించిన వరదలకు సంబంధించిన వరద సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఓకొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం లో భాగంగా 27 రాష్ట్రాలకుగానూ రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా నుంచి 18 రాష్ట్రాలకు 4,808.30 కోట్లు కేంద్రం అందించింది. తాజాగా కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని రాష్ట్రాల పరిస్థితిని పరిశీలిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన 5 రాష్ట్రాల ప్రజలకు సహాయం చేయడానికి హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని కమిటీ నిధులు కేటాయించింది. గత ఏడాది కొండచరియలు విరిగిపడటం, వరదలు, ఆకస్మిక వరదలు, తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద ఉన్నత స్థాయి కమిటీ రూ.1554.99 కోట్ల అదనపు నిధులు కేటాయిస్తూ వారికి శుభవార్త చెప్పింది. అమిత్ షా నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ తాజాగా కేటాయించిన ఈ అదనపు సాయం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు విడుదల చేసిన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నిధుల కంటే ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ాఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు ఇవ్వగా, కింద 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర విపత్తు నిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ. 2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ. 719.72 కోట్లు విడుదల చేయడం తెలిసిందే.విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై ప్రకటన చేసింది. ఎన్డీఏ మిత్రపక్షాలలో ఏపీ, బిహార్ లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటాయించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

## భూమి వైపు దూసుకువస్తోన భారీ గ్రహశకలం

**హ్యూస్టన్ :** అంతరిక్షంలో ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్‌లోనే ఆ గ్రహ శకలాన్ని గుర్తించామని, దానిని 2024 వైఆర్4గా వ్యవహరిస్తున్నామని వారు తెలిపారు. ఆ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం ఒక శాతం ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు తాజాగా ఆ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఆ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22న భూమిని తాకవచ్చునని వారు సూచిస్తున్నారు.ఈ ఏడాది జనవరి 29న మరొకసారి 2024 వైఆర్4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం ఒక శాతం ఉన్నట్లు తేలిందని వారు చెబుతున్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఆ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని వారు తెలిపారు. భారీ పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపుయ దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలియజేశా రు. ఒక వేళ ఆ గ్రహశకలం భూమిని ఢీకొనకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తరువాత పేలిపోయినా ప్రభావం భారీగానే ఉంటుందని వారు సూచించారు. హిరోషిమా పై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని వారు అంచనా వేశారు. గ్రహశకలం మార్గాన్ని పరిశీలించగా, అది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రియా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలలో ఏదో ఒక చోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు.

# తాగునీటి వ్యవస్థ స్థిరీకరణకు నిధులు మంజూరు చేయండి

-మొదటిపేజీ తరువాయి

గుర్తు చేశారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న అన్ని రాష్ట్రాల తాగు, సాగునీటి పారుదల శాఖ మంత్రుల రెండో సదస్సులో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు.కేంద్ర జల శక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని రాష్ట్రాల మంత్రులు పాల్గొన్న సదస్సులో, తెలంగాణ అమలవుతున్న మిషన్ భగీరథ, ఇతర తాగు నీటి పథకాలను వివరించడంతో పాటు రాష్ట్ర అవసరాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దేశ స్వాతంత్రం నుంచి నేటి వరకు దేశంలో, తెలంగాణ ప్రాంతంలో తాగు నీటి సరఫరా కోసం ఆయా ప్రభుత్వాలు చేపట్టిన చర్యలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. మారిన జీవన పరిస్థితులు, ప్రజల అవసరాల నేపథ్యంలో ఊరుమ్మడి బావి నుంచి ఇంటింటికి నల్లా ఏర్పాటు వరకు సాధించిన పురోగతిని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేయి కోట్ల ఖర్చుతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల వివరాలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదని.. అది మానవాళి మనుగడకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కుని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే అన్నారు. వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో తాగు నీటి కొరతను తీర్చేందుకు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ తాగు నీటి సరఫరాను పెంపొందించడంలో పంచవర్ష ప్రణాళికలు ఎంతో దోహద పడ్డాయని మంత్రి సీతక్క గుర్తు చేశారు. కేంద్రంలో గత ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించడం వల్ల 1980 నాటికే.. 83% గ్రామీణ ప్రాంతాలకు కనీసం ఒక తాగునీటి వనరు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ నేషనల్ డ్రింకింగ్ వాటర్ మిషన్ ( నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు సురక్షితమైన మంచినీటిని అందించడానికి కృషి చేసాయని తెలిపారు. దానికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి నల్లా నీళ్లిచ్చే పథకాన్ని అమలు పరుస్తోందన్నారు మంత్రి సీతక్క.ప్రతి వ్యక్తికి సురక్షిత మంచి నీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ



నీటి సరఫరా ) వ్యవస్థను వేల కోట్ల ఖర్చుతో అప్పటి ప్రభుత్వాలు బలోపేతం చేశాయని గుర్తు చేశారు సీతక్క. ఇందులో బాగంగా 1,59,312 చేతి పంపులను, 14,054 సింగిల్ విలేజ్ స్కీమ్‌లు , 149 మల్టీ విలేజ్ స్కీమ్‌లు, వేలాది పైప్డ్ వాటర్ సప్లై ( స్కీంలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, లక్షలాది నల్లా కనెక్షన్లతో ప్రజల తాగు నీటి అవసరాలు తీర్చాయన్నారు. అయితే గతంలో ఉన్న తాగు నీటి సరఫరా పథకాలు, మౌలిక సదుపాయాలను అనుసంధానం చేస్తూ ప్రతి మనిషికి రోజుకు సగటున వంద లీటర్ల నీటిని సరఫరా చేసే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం 2016 లో మొదలయ్యిందని చెప్పారు. రూ. 28 వేల కోట్ల రుణాలతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది, మరింత పటిష్ట పరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

**ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నాం..**

తమ ప్రభుత్వం తాగునీటి స్థిరీకరణ లక్షంగా పనిచేస్తుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి నీటిని సరఫరా చేసే క్రమంలో కొన్ని సార్లు సమస్యలు తలెత్తుతున్నాయని, ఆయా రిజర్వయర్లలో నీటి కొరత తలెత్తినప్పుడు మిషన్ భగీరథ వ్యవస్థ నిరూపయోగంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందుకే లోకల్ సోర్స్ లను వినియోగించుకునేందుకు వీలుగా సమీపంలోని నీటి వనరులను గుర్తించి తాగు నీటి అవసరాలను వాడుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉదాహరణకు, తన ములుగు నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు, గూడాలకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలేరు రిజర్వాయర్ నుండి తాగునీటిని పంపింగ్ చేస్తున్నారని?అక్కడ, నీటి మట్టం తగ్గినప్పుడు ఎక్కువ దూరం పంపింగ్ చేయడం సాధ్యం కావడం లేదన్నారు. అందుకే తన నియోజకవర్గానికి సమీపంలో ఉన్న ఉన్న పాకాల సరస్సు వద్ద ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని పంపింగ్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. వేయి కోట్ల వ్యయంతో అనేక నియోజకవర్గాలకు తాగు నీరిచ్చేలా 18 ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు.గత వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా స్థానిక వనరుల నుంచి నీటిని ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం రూ.300 కోట్లు వెచ్చించిందన్నారు. భారీ వర్షాల కారణంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు తీవ్రంగా దెబ్బతిన్నా?తాత్కాలిక ప్రాతిపదికన స్థానిక వనరుల నుండి తాగు నీటిని అందించడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పారు. మిషన్ భగీరథ ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మొబైల్ యాప్ ద్వారా నీటి సరఫరా, నిర్వహణ వ్యవస్థను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం 24గంటల పాటు పనిచేసేలా టోల్ ఫ్రీ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అయితే మిషన్ భగీరథను మరింత పటిష్టపరించేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం ఆర్థిక చేయుత నివ్వాలని కోరారు మంత్రి సీతక్క.మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ. 28 వేల కోట్లను బ్యాంకుల నుంచి రుణాల రూపంలో తీసుకున్నామన్నారు. ఏటా రూ. 1,185 కోట్లను వార్షిక వడ్డీ ల రూపంలో చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇవి కాకుండా నిర్వహణ, విద్యుత్ ఖర్చుల కోసం ఏటా రూ. 1,527 కోట్లను వెచ్చిస్తున్నామని తెలిపారు. బ్యాంకులకు వార్షిక చెల్లింపులు, కొత్త ప్రాజెక్టులు, కనెక్షన్ల కోసం మొత్తంగా ఏటా రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ ప్రభుత్వం వేల కోట్లు వెచ్చిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలే తప్ప ఇప్పటి వరకు నిధులు రాలేదని మంత్రి సీతక్క గుర్తు చేసారు. అందుకే గతంలో నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన చేసిన విధంగా కనీసం రూ. 16 వేల కోట్లను తెలంగాణకు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు మంత్రి సీతక్క.

# కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆయన తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. శ్రీశైలం ఆనకట్ట, నాగార్జున సాగర్ కుడి గట్టు నుండి కృష్ణా నది నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా మళ్లించకుండా ఆపడానికి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. కృష్ణా నది నీటి వినియోగాన్ని పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కూడా ఆయన పట్టుబట్టారు. తెలంగాణకు హక్కుగా ఉన్న వాటాను కాపాడటానికి కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ కేసును త్వరగా పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల పూడికతీత ఖర్చులను కేంద్రమే భరించాలని మంత్రి కోరారు. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ప్రాజెక్టులకు అందించే మద్దతుకు అనుగుణంగా మేడిగడ్డ ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ విచారణను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర చట్టం ప్రకారం ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో పూడికతీత ప్రయత్నాలను ప్రారంభించిందని, ఈ చొరవలకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం కోరిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై దర్యాప్తు గురించి, విచారణ చాలా నెలలుగా పెండింగ్‌లో ఉందని, త్వరితగతిన పూర్తయ్యేలా జల్ శక్తి మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ ద్వారా 55 కి.మీ నదిని కవర్ చేసే తెలంగాణ ప్రతిష్టాత్మకమైన మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను హైలైట్ చేస్తూ గంగా, యమునా పునరుజ్జీవన ప్రాజెక్టులకు అందించిన సహాయం మాదిరిగానే పూర్తి ఆర్థిక సహాయం అందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరారు.హైదరాబాద్‌కు స్థిరమైన నీటి నిర్వహణను నిర్ధారించడంతో పాటు నదీ పర్యావరణాన్ని పునరుద్ధరించడం, మురుగునీటి నిర్వహణను




మెరుగుపరచడం, పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ చొరవ లక్ష్యమని అన్నారు. మూసీ నది వెంబడి ట్రంక్ , ఇంటర్‌సెప్టర్ మురుగునీటి నెట్‌వర్క్‌ల ఏర్పాటుకు రూ. 4,000 కోట్లు, గోదావరి నదిని ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జలాశయాలతో అనుసంధానించడానికి అదనంగా రూ. 6,000 కోట్లు ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ అనుసంధానం హైదరాబాద్ తాగునీటి సరఫరాను సురక్షితం చేస్తుందని, అలాగే మూసీ నది పునరుజ్జీవనాన్ని కూడా నిర్ధారిస్తుందన్నారు. పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులను వేగవంతం చేయాలని, తెలంగాణలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు తక్కువ ఖర్చుతో కూడిన, దీర్ఘకాలిక నిధులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. 'ఇండియా ఏ 2047 ? ఎ వాటర్ సెక్యూర్ నేషన్' అనే థీమ్‌తో జరిగిన అఖిల భారత జల మంత్రుల సమావేశం దీర్ఘకాలిక నీటి భద్రతా వ్యూహాలపై దృష్టి సారించింది. తెలంగాణ డిమాండ్లు కృష్ణా నది నీటి కేటాయింపు, కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు మూసీ నది పునరుద్ధరణకు సంబంధించిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రస్తావించారు.

# కేసీఆర్, రేవంత్‌పై ఈటల హాట్ కామెంట్స్

**వరంగల్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు చేశారు. అంతేకాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు ఈటెల రాజేందర్. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల



విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## భవిష్యత్తులో కాంగ్రెస్ మళ్లీ గెలవదు

-మొదటిపేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గురించి, ప్రజల గురించి బీఆర్ఎస్ మాత్రమే ఆలోచించగలదని అన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ, కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకోవడానికి పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ తదితర అంశాలపై చర్చించారు. పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానంపై కేసీఆర్ వివరించారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం, అధికారంలోకి వచ్చాక తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని కూడా వివరించారు.

**ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభ**

ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీ రజతోత్సవ వేడుకలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ కమిటీలను వేయాలని నిర్ణయించారు. కమిటీల ఇంఛార్జి బాధ్యతలను హరీశ్ రావుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ వెళ్లామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే అధికారులు ఉన్నారని, కానీ ప్రభుత్వం వారితో సరిగ్గా పని చేయించుకోవడం లేదని విమర్శించారు. ఏప్రిల్ 10వ తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే

-మొదటిపేజీ తరువాయి

మారారు. ఇలాంటి ప్రచారం చేయడం సరైంది కాదు. ఇది ఖండించ దగ్గ విషయం' అని సీరియస్ టోన్‌తో అన్నారాయన. అయితే.. ఇప్పటికీ మించి పోయింది ఏమీ లేదని.. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ కోసం అంతా కష్టపడాలని సూచించారు.

కేసీఆర్ చేసిన ఆ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. 'కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేసాం. పంట బోనస్ , రైతు భరోసా పెంపు , 55 వేల ఉద్యోగాలు, డీఎస్సీ పోస్టింగులు ఇలా చెప్పుకుంటే పోతే అనేకం చేశాం. ఇంకా చేస్తాం. కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదు. అధికారం దరిదాపుల్లో కనబడక పోవడంతోనే కేసీఆర్‌లో అసహనం ఎక్కువై ఇలా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తారు... ఇది పక్కా. ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా ,మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి చేస్తాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి. తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తాం. ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ కలసి రావాల్సిందేనని డిమాండ్ చేశారు పొన్నం ప్రభాకర్.

## రేషన్ కార్డుల పంపిణీకి కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

దృష్టిలో ఉంచుకుని, ఫొటోలను ప్రదర్శించకుండా ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.ప్రస్తుతం ఎన్నికల నియంత్రణ లేని ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో మొదటగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా ఫుడ్ సెక్యూరిటీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత, రేషన్ కార్డులను 'ఫుడ్ సెక్యూరిటీ కార్డులుగా పిలుస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్న నేపథ్యంలో, కొత్త కార్డులు జారీ అయిన తరువాత ఈ సంఖ్య కోటి మార్కును చేరుకోనుంది.

**ఎటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై వేగం పెంచింది. అందులో భాగంగా కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి, డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫొటోలు ఉండాలా? వద్దా అనే వాటిపై సిఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఒకవేళ కుటుంబసభ్యుల ఫొటోలు లేకపోయినా కుటుంబ సభ్యుల పేర్లు మొత్తం ఇందులో ఉంటాయని అధికారులు పేర్కొంటు న్నారు. కార్డు వెనుకవైపు అడ్రస్, రేషన్ షాపు నెంబర్, ఇతర వివరాలు కూడా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తమిళనాడు, కేరళ లాంటి తదితర రాష్ట్రాల్లో రేషన్ కార్డు తరహాలో ప్రభుత్వం ఇక్కడ రేషన్‌కార్డు తీసుకురాబోతున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే పాత కార్డుల్లా కాకుండా స్మార్ట్ కార్డు రూపంలో ఏటిఎం కార్డు సైజులో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది.ఈ మేరకు కార్డుల డిజైన్‌ను అధికారులు రెడీ చేస్తున్నారు. ఒకవైపు సిఎం ఫొటో, మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటో, మధ్యలో ప్రభుత్వ లోగో ఉంటుందని అధికారికవర్గాల సమాచారం. ఇప్పటికే పలు రేషన్ కార్డు డిజైన్లను అధికారులు సిఎంకు చూపించారు. అయితే, ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిఎం ఆదేశించిన నేపథ్యంలోనే అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు...

## హరీశ్ రావుకు హైకోర్టులో ఊరట

**తన ఫోన్ ట్యాప్ చేశారని పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ ఫిర్యాదు**

**హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన హరీశ్ రావు**

**తదుపరి విచారణ చేపట్టే వరకు దర్యాప్తుపై స్టే విధించిన హైకోర్టు**



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు ఈరోజు స్టే విధించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని కోర్టు స్పష్టం చేసింది. తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వివిధ సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను అరెస్టు చేశారు. అతను హరీశ్ రావు వద్ద గతంలో పని చేశాడు. తనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును క్వాష్ చేయాలని హరీశ్ రావు, రాధాకిషన్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.మరోవైపు, ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్ధార్థ లూథ్రా వస్తారని పీపీ కోర్టుకు తెలిపారు. లూథ్రా మరో కేసులో బిజీగా ఉన్నందున సమయం కావాలని కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## సంపాదకీయం

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

జనతా పార్టీ విచ్ఛిన్నం తర్వాత 1980 ఎన్నికల్లో జనసంఘ్ మూలాలు ఉన్న వారు భారతీయ జనతా పార్టీ (బిజెపి)గా ఏర్పడి పోటీ చేసి కేవలం రెండు ఎంపి స్థానాలకు ఆ పార్టీ పరిమితమైంది. జనసంఘం మూలాలు, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండడం వలన భారత రాజకీయాలలో 2000 నాటికి బిజెపి అధికారం చేపట్టే స్థాయికి ఎదగగలిగినప్పటికీ వారు కేవలం హిందూ మత సెంటు మెంట్ మాత్రమే వాడుకున్నారు. ఇక గుజరాత్‌లో గోద్రా అల్లర్ల నుంచి బిజెపి కొత్తశకానికి నాంది పలికింది. హిందూ మతోన్మాదం రెచ్చగొట్టడం, పరమతంపై దాడులు చేయడం, పురిగొల్పడం వరకు ఆ పార్టీ ఆలోచనలు విస్తరించాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మారిన బిజెపి పరిస్థితి పట్ల చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. బిజెపి మారిన దూకుడుకు నరేంద్ర మోడీ, అమిత్ షా ల నాయకత్వంలో బిజెపి ఓ విశాల ప్రయోగశాలగా మారింది. కాంగ్రెస్ యుపిఎ రెండు ప్రభుత్వాల కుంభకోణాలు ఎండగట్టడంలో భాగంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం అన్నాహజారే నేతృత్వంలో మొదలైంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా బిజెపి రాజకీయ పట్టు నరేంద్ర మోడీ, అమిత్ షాల చేతికి చిక్కాయి. 2014 నుండి అధికారంలోకి వచ్చిన బిజెపి సరికొత్త ఆటకు తెరలేపింది. అధికారం స్థిరపరుచుకోవడం, ఉన్న అధికారంతో ప్రత్యర్థులను దెబ్బ తీయడం, పాలనలో సంఘ్‌పరివార భావశైలిని నిర్ణయాలుగా స్వీకరించడం మొదలైనప్పటికీ సుష్మా స్వరాజ్, మనోహర్ పాలేకర్, నితిన్ గడ్కరీ లాంటి మధ్యేవాద బిజెపి నేతలు కేబినెట్‌లో ఉండటం ఎన్‌డిఎ పక్షాల వలన మొదటిసారి ప్రభుత్వాన్ని చాలా బ్యాలెన్స్‌గా నడిపారు. అయితే భావజాల వ్యాప్తిలోనూ, సంఘ్‌పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో కీలక భూమికనే నిర్వర్తించారు. ఆ అయిదేళ్ళ కాలంలో జరిగిన రాజకీయ సంఘటనలన్నీ తమకు అనుకూలంగా మార్చుకోగలిగారు. ఇక 2019లో ప్రాంతీయ పార్టీల మధ్య సయోధ్య లేకపోవడం, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ ఏకీకరణ లేకపోవడం, ప్రతిపక్షాల బలహీనత మూలంగా అప్పటికే అధికారంలో ఉన్న బిజెపి తిరిగి అత్యంత మెజారిటీతో కేంద్రంలో సొంతంగా అదికారంలోకి వచ్చింది. దీనితో కేంద్రంలో మోడీ, అమిత్ షాల ఎత్తుగడలు సంఘ పరివార్ ఎజెండాను నేరుగా అమలు జరపడానికి కృషి చేశారు. ఎన్‌డిఎ పక్షాలను లెక్కచేయని స్థితిలో టిడిపి, శివసేన, నితీష్ లాంటివారు ఒక దశలో దూరం అయ్యారు కూడా? ఇక్కడ బిజెపికి కలిసివచ్చిన అంశం ఏమంటే దేశంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు సరైన సైద్ధాంతిక భూమికి లేక పోవడం, అధికారం కోసం అర్రులు చాచడం! కొందరు లొంగిపోయి వ్యవహారం చేస్తే, మరి కొందరినైతే తన అంగ, అర్థ, రాజకీయ బలాలతో రాష్ట్ర లను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టింది. కొన్ని పక్షాలను నిలువునా చీల్చి తమకు అనుకూలంగా మార్చుకుంది. ఇదే సమయంలో తమకున్న అధికార బలాన్ని, రాజకీయ చతురతతో, ఎత్తుగడలతో ఐటి, సిబిఐ, ఇడి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ సంస్థలను వాడుకుందనే ఆరోపణలు సైతం బిజెపి మూటగట్టుకుంది. ఇక్కడ ఆశ్చర్యకర విషయమేమంటే! ఈ సంస్థల దాడులు, కేసులు ఉన్న అనేక మంది బిజెపి పంచన చేరి వాటి నుండి బయటపడి అధికార అందలాలు అందుకోగా, రాజీపడని మరికొందరు నేతలు దారుణమైన కేసులు, అణచివేతలతో జైలు పాలయ్యారు. లాలూ ప్రసాద్ యాదవ్, మమత బెనర్జీ, కెసిఆర్, డికెశివకుమార్, సంజయ్ రౌత్, హేమంత్ సోరెన్ తోపాటు అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఉనికి లోనికి వచ్చిన కేజ్రీవాల్‌తో సహా అందరినీ ఆ చక్రబంధంలో ఇరికించి ఆటలాడుకున్నారు. ఇదే సమయంలో తమ సంఘభావజాలం అమలులో భాగంగా ఎన్ఆర్‌సి, జమ్మూ కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్ ఎడతెగని మత హింస, అయోధ్యలో రామాలయ నిర్మాణంతోపాటు హిందూ భావజాలం వ్యాప్తిలో అనేక దాడులు, ఘర్షణలకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో తమ భావజాలానికి ప్రమాదకరమని భావించిన మేధావులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై దేశద్రోహం చట్టం క్రింద, భీమా కోరేగావ్ కేసు, అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, స్టాన్ స్వామి, సాయిబాబా లాంటివారు అంతిమ శ్వాస విడిచారు. ఒక రకంగా ఇటలీ, జర్మనీలో రాజకీయ పక్షాల మాదిరిగా తమ వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పాలక పక్షాలను గానీ బిజెపి సహించలేకపోతుంది అనే ఆరోపణ ఉంది? ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడింది? దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో కూడా తెచ్చిన చట్టాలు తమ భావజాలానికి కనుగుణంగా ఉండడం, చివరకు రైతుల దీర్ఘకాలిక ఉద్యమానికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పని స్థితి వచ్చింది. ఆశ్రిత పెట్టుబడిదారి వర్గాన్ని ప్రోత్సహిస్తూ వాటి వాటాల కొనుగోలు ద్వారా మీడియా సంస్థలను నియంత్రణ చేసే స్థాయికి బిజెపి చేరుకుందనే విమర్శలు ఉన్నాయి. బిజెపి ప్రాంతీయ పార్టీలను తన రాజకీయ క్రీడలో పావులుగా చేసుకొని 2024 ఎన్నికల్లో సైతం తన పాత మిత్రులు చంద్రబాబు, నితీష్ కుమార్‌లను దగ్గర చేసుకొని స్వల్ప మెజారిటీతో అధికారం మూడవసారి చేపట్టింది. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్‌ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే!

# దక్షిణ కైలాసం శ్రీకాళహస్తి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున ఉంది. ఇది దక్షిణ భారత దేశంలోనే ప్రాచీనమైన, పంచభూత లింగములలో నాల్గవ దైన వాయు లింగము గల గొప్ప శైవ పుణ్యక్షేత్రము. ఇక్కడ రెండు దీపాలలో ఒకటి ఎప్పుడూ గాలికి కదులుతూ ఉంటుంది, మరొకటి ఎల్లప్పుడు నిశ్చలముగా ఉంటుంది. పంచ భూతాలయిన భూమి, ఆకాశం, నీరు, వాయువు, అగ్ని శక్తులను పరమేశ్వరుడు తనలో నిక్షేపించు కొని, లింగాకా రంగా ఆవిర్భవించాడు. కంచి క్షేత్రంలో పృథ్వీ లింగంగా, చిదంబర క్షేత్రంలో ఆకాశ లింగంగా, జంబుకేశ్వర క్షేత్రంలో జల లింగంగా, అరుణా చలంలో అగ్ని లింగంగా, శ్రీకాళహస్తిలో వాయు లింగంగా ఆవిర్భవించాడు. అందుకే శ్రీకాళహస్తీశ్వరుని పక్క నున్న రెండు దీపాలు శివలింగ ఉచ్ఛ్వాస నిశ్వాసాల వలన వచ్చే గాలికి కదులుతూ వుంటాయి. ఈ శివలింగం స్వయంభూ లింగం. శైవ క్షేత్రాలలో కల్లా అత్యుత్తమ మైంది శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం. ఇక్కడి పర్వత శ్రేణులే దక్షిణ కైలాసగిరి పర్వతాలు. ఈ క్షేత్రాన్ని దక్షిణ కైలాసం అని పిలుస్తారు. పవిత్ర శ్రీకాళహస్తి క్షేత్రానికి వచ్చి, శ్రీకాళ హస్తీశ్వరుని, శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవిని దర్శించినంత మాత్రాన ముక్తి కలుగుతుందని ప్రశస్తి. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగాను, కాళహస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణా మూర్తి దక్షిణ ముఖం (మహాద్వారం ఎదురు) ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై ఉన్నారు. క్షేత్ర పురాణ కథనాల ప్రకారం దక్షిణ కైలాస మందు వాయు లింగాకృతి గల శివలింగాన్ని కాళం అనే పేరుగల సర్పం ప్రాతఃకాల మందే మణులతో పూజిస్తూండేది. మధ్యాహ్న సమయంలో అక్కడికి వచ్చే ఏనుగు శివునికి సర్పంచే సమర్పించబడ్డ మణులను రాళ్ళుగా భావించి, వాటిని తొలగించి తన తొండంతో తెచ్చిన నీటితో లింగానికి అభిషేకం చేసి, కమలాలతో పూజిస్తూండేది. సర్పం సమర్పించిన మణులను ఏనుగు, ఏనుగు సమర్పించిన కమలాలను సర్పం తొలగిస్తూం డేవి. తమ పూజలకు భంగం కలిగిస్తున్న వారిని కనిపెట్టి, శిక్షించాలని ఒకటి కొకటి భావించాయి. ఒకరోజు సర్పం శివలింగం వెనుక భాగాన వేచి ఉండగా, ఏనుగు ప్రతిరోజూ లాగానే వచ్చి, మణులను తొలగించి, అభిషేకం చేసి పద్మాలతో పూజిస్తూండగా సర్పం, తను సమర్పించిన మణులను తొలగించిన ఏనుగు తొండంలోకి ప్రవేశించింది. ఆ బాధను భరించలేక ఏనుగు ఘీంకారం చేస్తూ శివుని వెనుక భాగాన గల పర్వతాన్ని తొండంతో ఢీకొట్టింది. వెంటనే ఏనుగు, అదే సమయంలో తొండంలో గల సర్పం కూడా మరణించడం జరిగాయి. రెండూ ఒకేసారి రెండు జీవులూ పరమ శివునిలో ఐక్యమైనాయి. పరమశివుడు వాటి భక్తికి మెచ్చి వరం కోరుకోమనగా, అవి, ఆ వాయులింగం తమ పేరున ప్రసిద్ధి చెందాలని కోరుకున్నాయి. మొదట 'శ్రీ' అనే పేరు గల సాలీడు శివ సాయుజ్యం పొందడం, తర్వాత కాళం, హస్తి శివసాయుజ్యం పొందినందున, వాటి కోరికపై పరమేశ్వరుడు వెలసిన వాయులింగాన్ని 'శ్రీకాళ హస్తీశ్వరుడు' అని, ఆ క్షేత్రం దక్షిణ కైలాసానికి బదులుగా 'శ్రీకాళహస్తి' అని పిలువబడు తుందని కైలాస నాథుడు అనుగ్రహించినట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. క్రీ.శ. 12వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడు అనే రాజు శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. రాజేంద్ర చోళుని పాలన 13వ శతాబ్దంలో ముగిసిన తర్వాత, విజయ నగర రాజులైన సాళువ రాజు, శ్రీకృష్ణదేవ రాయలు, శ్రీకాళ హస్తి జమిందారుల హయాంలో ఈ దేవాలయం అనేకవిధాలుగా అభివృద్ధి చెందినట్లు చెపుతారు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని, మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాలను నిర్మించారు. క్రీస్తు శకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను, నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా వంద స్తంభాలు కలిగిన మంటపం, అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలి గోపురాన్ని నిర్మించినట్లు తెలియ జేస్తుంది. క్రీస్తుశకం 1529 అచ్యుత రాయలు తన పట్టాభిషేక మహోత్స వాన్ని ముందు ఇక్కడ జరుపుకొని తరువాత తన రాజధానిలో జరుపు కొన్నాడు. ఈ ఆలయంలో ప్రధానంగా రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు విశేషంగా జరుగుతాయి. దేశం నలు మూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ తమ దోష నివృత్తి కావించు కుంటారు. రుద్రాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరా భిషేకం మొదలైన పూజలు కూడా జరుగు తాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు సేవలు నిర్వహించ నున్నారు. ఈ ఏడు శివరాత్రి ఉత్సవాలు ఫిబ్రవరి 21న భక్త కన్నప్ప ధ్వజారోహణం, 22 న స్వామివారి ధ్వజారోహణం, 23 రెండవ తిరునాళ్లు (భూత రాత్రి), 24వ తేదీ మూడవ తిరునాళ్లు (గంధర్వ రాత్రి), 25 (నాగరాత్రి) నాలుగవ తిరునాళ్లు, 26 న మహాశివరాత్రి, నంది సేవ, లింగోద్భవం, 27 న ( రాత్రి) రథోత్సవం (ఉదయం), బ్రహ్మరాత్రి, తెప్పోత్సవం, 28న శివపార్వతుల కల్యాణం. (స్కంద రాత్రి), 1న సభాపతి కల్యాణం (ఆనంద రాత్రి), 2న గిరి ప్రదక్షిణ. (రుషి రాత్రి), 3 న తీర్థవారి, ధ్వజావరోహణం, 4: పల్లకీ సేవ (రాత్రి), 5న ఏకాంత సేవ, 6 న నిత్యోత్సవం, అభిషేకం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాలకుహాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి రాత్రి రోజున లింగోద్భవం జరుగుతుందని, భక్తులందరికి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుణ్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అందరికీ ఉచితంగా లడ్డూలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. వీఐపీల కోసం ప్రత్యేక దర్శన వేళలు అమలు చేయాలని నిర్ణయించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను డ్రోన్లు, 350 నుంచి 400 కెమెరాలతో పర్యవేక్షించనున్నారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో దర్శనానికి వచ్చే మహిళలకు గాజులు, అమ్మవారి కుంకుమ ప్రసాదం, జాకెట్ అందించాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు శ్రీకాళహస్తి ప్రజలకు ఫిబ్రవరి 27న ఆలయంలో ఉచిత దర్శన సౌకర్యం కల్పించారు. ఆధార్ కార్డు ఆధారంగా వారికి ఉచితంగా దర్శనం కల్పించనున్నారు.

# వివక్ష నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించ బడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేద రికం, నిరుద్యోగం వంటి సమస్యల ను అధిగమించడానికి చేయవల సిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపు కోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్య సమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలం దరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమాన త్వం, నిరుద్యోగం, మానవ హక్కు లు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామర స్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంబీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధిక శాతం పొందలేక పోతున్నారు. ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియో గించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేం దుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతు న్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యో గులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు.అత్య ధిక సంఖ్యాకులైన యువ జన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతు న్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకు లోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు మరియు సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమాన త్వం మరియు ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గై కొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారి ద్ర్యం, ఉచ్చులనుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. పని ప్రదేశాల్లో మౌలిక హక్కులను పరిరక్షించాలి..సామాజిక న్యాయం సాకారం కావాలంటే... పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తి ఉపాధి మరియు మంచి పనిని అందించడానికి, స్త్రీ పురుషులకు సమాన హక్కులను సాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం మరియు సామాజిక న్యాయాన్ని అందించ డానికి పాలక వర్గాలు కృషి సల్పాలి.



# చిరు వ్యాపారులకు కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ






## రూ.కోటి 15 లక్షల నిధులు మంజూరు చేయించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** ఉప్పల్ లో చిరు వ్యాపారుల కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు రూ.కోటి 15 లక్షల నిధులను మంజూరు చేయించిన విషయం తెలిసిందే..ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో బుధవారం రజితాపరమేశ్వర్ రెడ్డి కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు..చిరు వ్యాపారుల అభివృద్ధి,సంక్షేమం కోసం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గం లోనూ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగూర్ బాషా,పీరంభి,అల్లా బాషా,కాజా మౌలానా,ఖాజా మల్లికార్జున్,నడిపి మౌలానా, నవీసభ్, శ్రీను, ఖాదర్ బాషా, సిద్ధయ్య,డివిజన్ అధ్యక్షుడు బాకరం లక్ష్మణ్, ఈగ అంజయ్య, తేల్కల మోహన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, తుమ్మల రాజేందర్ రెడ్డి,ఖాజా మౌలానా.నాగారం వెంకటేష్, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుఖ జీవన్,మంద మురళి కృష్ణారెడ్డి. సుంకు శేఖర్ రెడ్డి. మా శెట్టి రాఘవేందర్ గుప్తా,పూజారి హనుమంతు, భాస్కర్ రెడ్డి . అన్వర్. అఫ్జల్. ప్రశాంత్ రెడ్డి, హనుమాన్ దాస్,శ్రీను, ప్రసాద్,అశ్విన్,పండ్ల వెంకటేష్, మామిన్ల శ్రీకాంత్, కిషోర్,శ్రీకాంత్,నందు, పులేందర్, గౌరిషర్టీ శ్రీనివాస్,కోరుట్ల శ్రీనివాస్, బ్రహ్మాజీ, తెలుకుంటల ప్రవీణ్, సంపత్,శ్రీకాంత్, రామకృష్ణ, సురేష్,పులిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిజాంపేట నుండి బైక్ పై కుంభమేళాకు బయలుదేరిన గ్రామ యువకుడు..




**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన గ్రామ యువకుడు బజార్ చందుగౌడ్,అతని ఫ్రెండ్ తో కలిసి తన బైక్ పై కుంభమేళా టూ అయోధ్య రామ మందిరం,కాశీ యాత్రకు బయలుదేరారు.ఈ రెండు రోజుల యాత్రకు సంబంధించి సుమారు 1100 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి ఉండగా రోజుకు 800 కిలోమీటర్లు ప్రయాణం కొనసాగిస్తామని తెలిపారు.పుణ్య గంగా నదిలో స్నానాని ఆచరించి ఆ దేవదేవుడు అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకొని కాశీ యాత్రను పూర్తి చేసుకుంటామని తెలిపారు.

## మృతుని దహన సంస్కారాలకై ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన కమ్మరి సదా నందం బుధవారం మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెదక్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి మృతిని దహన సంస్కరాల కొరకై రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెల్లా దుబ్బరాజా గౌడ్,మాజీక్ ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ గౌస్,వై.శ్రీనివాస్ గౌడ్,అంజా గౌడ్, వై.లింగం,రాజాగౌడ్,బాలరాజు,కుమ్మరి శంకర్, పర్షగౌడ్, కేశాల యాదగిరి,కేశాల నారాయణ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో గ్రామానికి చెందిన అక్కల నర్సింలు బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతుని కుటుంబానికి లేబర్ యూనియన్ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కల బాల్ రాజు, కోశాధికారి అక్కల రాహుల్,అక్కల నవీన్,యూనియన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజును చరిత్రలో స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆయన 17 సంవత్సరాల వయస్సు లోనే భవాని మాత ఖడ్గంతో హిందుత్వం పై నీలి నీడలు కమ్మిన సమయంలో విదేశీ దురక్రమణ దారుల నుంచి హిందుత్వాన్ని భారతదేశాన్ని రక్షించుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. భారతదేశంలో భారతీయులంతా చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడ ల్లో నడుస్తూ ఆశయ సాధనకు ప్రతి ఒక్క హిందువు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శనగపల్లి తిరుపతి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సిద్ధరామ్ రెడ్డి,నరేందర్,బండారి ప్రశాంత్,పంజా మహేంద ర్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, చెర్వీరాల చంద్రశేఖర్, రాజిరెడ్డి, బట్ట మహేష్, వినోద్, ప్రవీణ్,విశ్వేశ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేది ఎప్పుడు.?






**అదనపు గదులు లేక ఆరు బయట చదువుకుంటున్న వైనం..!**
**పాఠశాల సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్న విద్యార్థులు..**

**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో తరగతులు గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాలలో ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య 58 మంది ఉన్నారు. విద్యా బోధనలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులు మంచి విద్యను అందిస్తున్నారే కానీ పాఠశాలలో వసతులు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయన్నారు.గదులు లేక ఆరు బయట చెట్ల కింద చదువుకునే పరిస్థితి నెలకొందన్నారు.వర్షాకాలంలో వానలతో ఎండాకాలంలో ఎండల తీవ్రతకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే కరువయ్యారు.అలాగే పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేక ఇబ్బందులకు గురవుతున్నామని, వంటశాలకు గదిలేక రేకుల షెడ్డు కింద వంటలు చేసే పరిస్థితి నెలకొందన్నారు.నిత్యం రోజు కోతుల బెడదతో వంట చేసే సమయంలో కోతులు వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తు వంట చేసే సమయంలో కూరగాయలు ఎత్తుకెళు తున్నాయన్నారు.పాఠశాల పక్కనే పంట పొలాలు ఉండడంతో పొలాల నుండి విష సర్పాలు పాఠశాలలోకి రావడంతో విద్యార్థులు భయాందోళనకు గురువుతున్నామన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పాఠశాలకు సంబంధించి అదనపు గదులతో పాటు ప్రహరీ గోడ, వంటశాల గది ఏర్పాటు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుచున్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే వదిన దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యేలు,ప్రముఖులు



**ఉప్పల్,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** చీర్యాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ దశదిన కర్మకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి,డాక్టర్ సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,లు హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.దశదినకర్మకు మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్,రావుల శ్రీధర్ రెడ్డి,నందికంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,ఈనాడు ఎడిటర్ డీఎన్ ప్రసాద్, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలి..

**ప్రచారం నిర్వహించిన బిజెపి పట్టణ అధ్యక్షురాలు దారా కళ్యాణి**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** ఉమ్మడి ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ - నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో వాకర్స్ ను కలిసి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చినామల్ అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి,సీనియర్ నాయకులు మద్దెర్ల శ్రీనివాస్,గాండ్ల మహేష్,ఓల్లాల రజనీకాంత్,గంప చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక వినిపించాలంటే. బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించాలి..

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్క కొమరయ్య,లను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బెజ్జూర్,దహేగాం, పెంచికల పేట్,సిర్పూర్ మండలాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలిలో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు.డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డినీ గెలిపించలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.సమావేశానికి మండల అధ్యక్షులు లావణ్య, ధనుంజయ్,జాడి తిరుపతి, రాజేష్ ఆధ్యక్షత వహించగా,జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి,అశోక్ ఆర్యా,సీనియర్ నాయకులు కేశవరెడ్డి, వివిధ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ హేమనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి..

**కమిషనర్ కు కాలనీ అసోసియేషన్ ప్రతినిధుల వినతి..**



**హైదరాబాద్ ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** న్యూ హేమనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బోడుప్పల్ మునిసిపల్ కమిషనర్ శైలిజకు బుధవారం న్యూకాలనీ అసోషియన్ కార్యవర్గ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.న్యూ హేమానగరకాలనీ కామన్ రోడ్డు పండ్లు అర్ధాంతరంగా నిలిచిపోయాయని,అలాగే అనేక సమస్యలను కమిషనర్ కు వివరించారు. గతంలో సమస్యలపై వినతి పత్రాలు సమర్పించిన సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కమీషనర్ అనుకూలంగా స్పందించి కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. కమిషనర్ ను సన్మానిస్తామని పేర్కొనగా అందుకు భిన్నంగా కాలనీ అసోసియేషన్ నూతన ప్రతినిధులను కమిషనర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాజేష్,కార్యదర్శి సుధాకర్ రెడ్డి.కోశాధికారి వీరన్నచారి,కన్వీనర్ డాక్టర్ రాజు,సలహాదారులు చంద్ర మౌళి,కోశాది కారి మోహన్ రావు,విజయేందర్ రెడ్డి, కనకలక్ష్మి,క్రిష్ణ, ఈ.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ నాయకులు బండారి గంగాధర్



**శివంపేట,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బండారు లక్ష్మి,శ్రీనివాస్ దంపతుల కుమార్తె భవ్య-శ్రీనివాస్, ల పెళ్ళికి హాజరై నూతన వధూవరులను ప్రముఖ సంఘ సేవకులు,బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్ ఆశీర్వదించారు.ఆశీర్వదించిన వారిలో తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు





**నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,ఫిబ్రవరి 19(సూర్యరేఖ)** ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం హెచ్ బికాలనీ, మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణకాలనీలో ఘట్కే సూరజ్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా చత్రపతి శివాజీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మరాఠా సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసి పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా పట్టణ యువత శివాజీ అడుగుజాడల్లో నలవాలని సూచించారు.ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు.తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత,విస్తరణ కోసం భీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగపై ప్రచార కార్యక్రమం

**ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా శిక్షణ కార్యక్రమం.. ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టిజిఏఎన్ బి)సహకారంతో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టింది.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా,ఎన్ఎస్ఎస్ పి ఓ జె.విశ్వనాథ్ కుమార్,యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డా.ఆర్.చంద్రసాగర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నుండి ఇన్స్పెక్టర్ డి.రామ్ ప్రసాద్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించగా,ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి,ఎస్సై చిరంజీవిలు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు.తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నుండి ఇన్స్పెక్టర్ డి.రామ్ ప్రసాద్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించగా,ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి,ఎస్సై చిరంజీవిలు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల నిర్మూలనలో







ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సైనికుడిలా ప్రచారపోరాటం చేయాలని ఆకాంక్షించారు.డ్రగ్స్ సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1908కి తెలపాలని కోరారు.ఎ. ఎన్.బి.సిఐరామ్ ప్రసాద్ పలు డ్రగ్స్ బాధిత కేసులను,వాటి పరిణామాలను ఉదహరించి పిపిటీతో ప్రసంగించగా,ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి డ్రగ్స్ వ్యతిరేక చట్టాలు - సెక్షన్లు - శిక్షలు తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సిహెచ్.యమున యువతకు పునరావాసం, డీఅడిక్షన్ అనే అంశాలపై ప్రసంగించింది.ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ...డ్రగ్స్ కీ,నేరాలకీ మధ్యగల సంబంధాల దృష్ట్యా తెలంగాణాని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత యువతదే అన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.గీత మాట్లాడుతూ...వివిధ రకాల డ్రగ్స్ లను ఉదహరించారు.డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ...డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమం ప్రాథమిక లక్ష్యమని అన్నారు.అనంతరం ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకి ధృవపత్రాలు అందజేశారు. అకడమిక్ కో- ఆర్డినేటర్ కె.గీత,డా.జి. తిరుపతయ్య పాల్గొని ప్రసంగించగా, అధ్యాపకులు డా.సిహెచ్ సత్య నారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, డా.వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు






**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

**ఉప్పల్,ఫిబ్రవరి 19(సూర్యరేఖ)** రామంతపూర్ మెయిన్ రోడ్డు టీవీ స్టూడియో వద్ద గల శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులు పాల్గొని శివాజీ మహారాజ్ కు పూలమాలలతో ఘన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజ్ స్థాపించిన గొప్ప సామ్రాజ్యం ఆధునిక భారతీయ చరిత్రపై గొప్ప ప్రభావాన్ని చూపింది.ఆయన కొంకణ్ తీరాన్ని విస్తరించి ఉన్న శక్తివంతమైన నావికాదళం సైన్యాన్ని నిర్మించాడు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును ఎదిరించి మరాఠా రాజ్యాన్ని స్థాపించిన ధైర్యవంతులైన భారతదేశ పాలకులలో ఛత్రపతి శివాజీ ఒకరిగా పరిగణించబడతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తిందేరు హనుమంతరావు, వేములకొండ సోమశేఖర్ గౌడ్,ముత్తినేని జగదీష్, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు సంకూరి కుమారస్వామి,ఉలుగొండ నారాయణ దాసు,శాగ రవీందర్, వేముల తిరుపతయ్య,పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పడిగెం నాగేష్, నిరంజన్ గౌడ్, పలుగుల అంజయ్య పటేల్,తమ్మలి రవి, కల్మకళ్ళ లింగం, దర్శనాల సుధాకర్,ఆనంద్,శీలం సోమశేఖర్ గౌడ్, పత్రి శ్రీనివాస్,తాళ్ల మంగా గౌడ్,వీణ డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతి లేని డ్రగ్ గోదాం పై డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు..

**ఆరు లక్షల 70 వేల విలువచేసే మెడిసిన్ డ్రగ్స్ టాబ్లెట్ స్వాధీనం..**

**ఉప్పల్,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** ఉప్పల్ లో గడువుతీరిన మెడిసిన్ డ్రగ్స్ ను డంప్ చేస్తున్న గోడౌన్ పై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు.ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియాలోని లక్ష్మీనారాయణ కాలనీలో లైసెన్సు లేకుండా మెడిసిన్ డ్రగ్స్,ట్యాబ్లెట్ లనుని డంప్ చేస్తున్న గోదాంపై డ్రగ్ కంట్రోల్ అధికారులు రైడ్స్ చేసి అక్రమంగా డంప్ చేసిన రూ.6.70 వేలు విలువ జేసే మెడిసిన్ డ్రగ్స్ ,ట్యాబ్ లెట్ లను స్వాదీనం చేసుకున్నారు. అధికారులు స్వాదీనం చేసుకున్న మెడిసిన్స్ లో అనుమతి లేని ఆరు రకాల డ్రగ్స్ ఉన్నాయని వాటిలో





ఎక్స్ ఫైర్ దాటిన కలిగిన డ్రగ్స్, అబార్షన్ కిట్స్ ఉన్నాయని అధికారులు తెలిపారు. నిందితుడు అద్దంకి వెంకట సురేష్ బాబుపై విచారణ అనంతరం డ్రగ్ కంట్రోల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## నేటి తరానికి శివాజీ ఆదర్శం..

**పిఎసిఎస్ డైరెక్టర్ బిక్యానాయక్ నితిన్ నాయక్**



**చేగుంట,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** నర్సంపల్లి పెద్ద తండాలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని పిఏసిఎస్ డైరెక్టర్ నర్సంపల్లి పెద్ద తండా బిక్యానాయక్,నితిన్ నాయక్ సమక్షంలో శివాజీ చిత్రపటానికి పూలమాలు వేసి కొబ్బరికాయలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి తరానికి శివాజీ ఆదర్శమని కొనియాడారు మరాఠా స్వతంత్ర రాజ్య స్థాపకుడు అయినా చత్రపతి శివాజీ మరాఠా యోధుడిగా పరిపాలన అధ్యక్షుడిగా పేరు పొందాడని తండా యువకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నితిన్ నాయక్, సందీప్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాష, కార్యదర్శి వినోద్,స్కూల్ ఉపాధ్యాయుడు నందు, యువకులు మోహన్, నవీన్,జగన్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అయినా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

**ఏఐటీయూసీ నుంచి సిఐటియులో చేరిన వారికి ఆహ్వానించిన సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 19** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పేరుగాంచిన కాటేదాన్ పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని రంగారెడ్డి జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమోహన్ తెలిపారు.నిరంతరం ప్రజల కోసం పనిచేసే వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం పారిశ్రామిక ఐలా కార్మికులు ఏఐటీయూసీ నుంచి సిఐటియులో చేరారు. సిఐటియులో చేరిన వారిని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయన్నారు.ఈ పరిశ్రమలకు రోజువారి రోడ్లు,డ్రైనేజీ,ఇతర సానిటేషన్ పనులను చేపట్టేందుకు తగినంత కార్మికులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత పెద్ద పరిశ్రమల ప్రాంతానికి క్లస్టర్ కు 12 మందిని కేటాయించి వారిపై పని ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు.ఇంత మొత్తంలో కార్మికులు పనులు చేయడం సాధ్యం కాదని అన్నారు.కార్మికులకు డ్రస్సులు,బూట్లు, చెప్పులు, బ్లౌజులు, ఈఎస్ఐ,పిఎఫ్,ఐడెంటి కార్డులు లేవన్నారు.కనీసం గుర్తింపు కార్డు సైతం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఈ కార్మికులను ఐలా ఇండస్ట్రీస్ ఏరియా రెగ్యులర్ కార్మికులుగా గుర్తించి ఇతర పరిశ్రమల ఏరియాలో ఐలా కార్మికులకు సమకూరుస్తున్న వేతనాన్ని ఇవ్వాలన్నారు.రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యలపై సిఐటియు తరఫున ముందుండి పనిచేస్తామని వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా కన్వీనర్ జాజాల రుద్రకుమార్,ఇండస్ట్రియల్ ఏరియా ఐలా కార్మికులు ఉమా బాబు,అశోక్,రామచందర్,పి లక్ష్మి,పుష్పమ్మ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ 10వ తరగతి అంతర్గత మార్కుల మూల్యాంకన..



**చేగుంట,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** వచ్చే నెలలో వచ్చే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థుల అంతర్గత మూల్యాంకణం కోసం అధికారుల ఆదేశాలతో రెడ్డీపల్లి గజేటెడ్ హెచ్ఎం గంగ బాయి,ధనుంజయ్,రాజులు విద్యార్థుల మార్కుల లిస్టులు తనిఖీ చేసి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పాత శాల గజిటెడ్ హెచ్ఎం గంగారావు,జగన్ లాల్, పెంటగౌడ్,విజేందర్ రెడ్డీ,కృష్ణమూర్తి,సంధ్యారాణి, సునీత,వాణి తదితరులు పాల్గొని వారికీ వివరాలు అందించారు.

## బెల్లంపల్లి తాళ్ల గురజాలలో పత్తి దగ్ధం

**మంటల్లో 60 శాతం నుంచి 70 శాతం వరకు పత్తి దగ్ధం**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై పత్తి దగ్ధమైంది.ఈ ఘటన బెల్లంపల్లి తాళ్ల గురిజాల గ్రామ పంచాయతీకి చెందిన పెండ్లి సంపత్.సుమారు 88 క్వింటాలు ఉండటంతో ప్రమాదవశాత్తు పత్తి కి విద్యుద్ఘాతమై దగ్ధం అయ్యింది. షార్ట్ సర్క్యూట్ వల్ల తమ పత్తి 60 శాతం వరకు కాళీ బూడిదైం దని బాధితులు తెలిపారు. వెంట నే బెల్లంపల్లి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడం జరిగిందని తెలిపారు. చేతికి వచ్చిన పంట అగ్గిపాలు రావడంచాలా బాధాక రమని ప్రభుత్వం తమకు సహాయం చేయాలని వారు తెలిపారు.

# ఛత్రపతి శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం..







**చత్రపతి శివాజీ నేటి యువతకు ఆదర్శప్రాయుడు..**
**స్త్రీని గౌరవించి దేశానికే ఉన్న తెచ్చిన మహా యోధుడు శివాజీ మహారాజ్..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 19** చత్రపతి శివాజీ నేటి యువతకు ఆదర్శప్రాయుడని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప ధీరుడు శివాజీ అని అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అత్తాపూర్ రామ్ మందిర్ రాంబాగ్ గ్రౌండ్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ప్రజా సంక్షేమం కోసం ఆయన నిరంతరం తపించారని చెప్పారు.చత్రపతి శివాజీ భారతమాత ముద్దుబిడ్డ అని,స్త్రీని గౌరవించి హిందూ మత ధర్మానికే వన్నె తెచ్చారని అన్నారు.దేశంలో మరాఠా వీరుడుగా పేరొందారని గుర్తు చేశారు.బ్రిటిష్ పాలకులను గడగడలాడించారని గుర్తు చేశారు.తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించారని అన్నారు.శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సిద్ధాంతాలను,లక్ష్యాలను సాధించ డానికి యువకులు,శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగ నియామకాలు పూర్తి చేసి పట్టభద్రులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాం

### ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 19(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 55 వేల ఉద్యోగ నియామకాలు పూర్తి చేసి పట్టభద్రులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని,317 జీవో రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానించిన విషయాన్ని ఉద్యోగులు గమనించాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు.బెల్లంపల్లి మండలంలోని ఆర్పి గార్డెన్లో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో నిరుద్యోగులకు నైపుణ్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.ప్రతి ఒక్క నిరుద్యోగికి నైపుణ్యాలు అందించి పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బలహీన వర్గాలపై పూర్తి చిత్తశుద్ధి ఉందనీ, బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్తరించాయని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో 150 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థను నెలకొల్పేందుకు కృషి చేశామని, బెల్లంపల్లిలో ఐటీ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వినోద్ చొరవతో బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాను వెన్నుదన్నుగా నిలుస్తున్నానని వెల్లడించారు.బెల్లంపల్లి ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల కలను నిజం చేసే దిశగా కృషి చేస్తున్నానని వెల్లడించారు.కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తెలంగాణలో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేతగా ఎదిగారని,నరేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి నరేందర్ రెడ్డి శాసనమండలి సభ్యులుగా గెలిపించాలని పిలుపునిచ్చారు.పేద విద్యార్థులకు తన విద్యా సంస్థలో ఉచితంగా విద్యనందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్,గోదావరిఖని ఎమ్మెల్యే మక్కన్ సింగ్,కాంగ్రెస్ నాయకుడు ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, యాదవ్,నాతరి స్వామి,బండి రాము,బండి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.







# పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ నుంచి ఉధృత పోరాటాలు..**
**మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఏసురత్నం**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 19** పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కే.ఏసురత్నం అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యేసు రత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.మున్సిపల్ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని కార్మికులను పర్మినెంట్ చేసే వరకు కనీస వేతనాలను రూ.26 వేలు అమలు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 1 వ తేదీన ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు.కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని,బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు.కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు.60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, కార్మికులకు సంవత్సరానికి ఒక కిట్టు ఇస్తున్నారని,అవి దేనికి సరిపోవడం లేదన్నారు.కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం యూనియన్ మహాసభలు నిర్వహించాలని సూచించారు. ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈ నెల 21వ తేదీన బుద్వేల్ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి ఆనంద్,ఏఐటియుసి సీనియర్ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,సత్యం,ఏ సంగారెడ్డి,పి నర్సింలు,కృష్ణారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలి

**శివాజీ మహారాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి..**
**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పి.కార్తీక్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19** హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని దయానంద ఏర్పాటు చేసిన బృందావన్ కాలనీలోని శివాజీ విగ్రహం వద్ద పి.కార్తీక్ రెడ్డి మహారాష్ట్ర సాంప్రదాయంలో పూలమాలలు వేసి నివాళులర్పిం శివాజీ గురించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.ఆయన స్ఫూర్తితో ధైర్యంగా ముందుకు సాగాలని అనుకున్న లక్ష్యాలను చేదించాలని తెలిపారు.ఛత్రపతి శివాజీ ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు.భారతదేశం గర్వించదగ్గ చరిత్రను సృష్టించిన మహావీరుడని కొనియాడారు. చత్రపతి శివాజీ పేరు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొప్ప పేరు అని కార్తీక్ రెడ్డి అన్నారు.ఈ పేరు వింటేనే భరతావణి పులకించిపోతుందన్నారు.మొగలుల దాడుల నుంచి హిందూ మతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠ యోధుడికే దక్కుతుందన్నారు.యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరగని యోధుడు అని కొనియాడారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నలవాలని సూచించారు.శివాజీ మహారాజ్ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ,డి.రమేష్ ముదిరాజ్, దయానంద్, సతీష్, విట్టల్ పూజారి, రాముయాదవ్,గుమ్మడి కుమార్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్,అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్,సరికొండ దుర్గేష్, రాజు, మహేష్, నర్సింగ్, భాస్కర్,సురేష్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్,అశోక్ కుమార్, సందీప్ గుప్తా, భూదేవి, మహిళలు,శివాజీ మహారాజ్ భక్త బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..

**నివాళులర్పించిన బిజెపి నాయకులు మల్లారెడ్డి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19** చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ శ్రమించాలని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శివాజీ చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీకి మల్లారెడ్డి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ. ప్రస్తుత భారతదేశం ఇలా ఉండడానికి కారణం చత్రపతి శివాజీ మహారాజ్ కారణమని అన్నారు. యువత శివాజీ ధైర్య సాహసాలను గుర్తు చేసుకోవాలని,ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.యువత శివాజీ ధైర్య సాహసాలను నింపుకోవడానికి ఆయన కథలను చదవాలని సూచించారు.అలాంటి మహనీయుడి అడుగుజాడల్లో నడిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయ్ కుమార్,జయానంద రెడ్డి,కిరణ్ చారి,జగన్,శేఖర్,యూత్ సభ్యులు అక్షయ్, సాయిరాం, శివానంద్,వనం సురేందర్,భరత్ కుమార్,భరత్ చారి,మనీష్,రాజా,సదాశివ్, హేమంత్, శివకుమార్,సిద్దు,వినాయక్,మనీష్ ఠాక్రే తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ




**మందమర్రి,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలో బుధవారం అలయ నిర్మాణ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు సతీసమేతంగా పాల్గొని పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తి చేసుకుని కులస్తుల చిరకాల వాంఛ నెరవేరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నెల్లి రాజలింగు, ఆలయ కమిటీ అధ్యక్షులు మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షులు గరిగె సుమన్,గౌరవ అధ్యక్షులు సంకేపల్లి ప్రభాకర్,ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కట్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు పిల్లి మల్లయ్య,అంకం కొమురయ్య,ఉపాధ్యక్షులు అంకం రాములు, పోలు సంపత్,కందుల ఓదెలు,కట్ల తిరుపతి,కనకట్ల స్వామి,కోశాధికారులు భీమరి సదానందం,పిల్లి మల్లేష్,సహాయ కార్యదర్శులు గోగుల లక్ష్మణ్,పోలు కుమారస్వామి,కోళ్ల వెంకట్,ప్రచార కార్యదర్శులు బండారి రాజు,గణవేని స్వామి,నీలి తిరుపతి,పోలు కార్తీక్, గరగంటి కొమురయ్య,లీగల్ అడ్వైజర్ దాసరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఎమ్మెల్సీ స్థానాలు కైవసం చేసుకుంటాం



**కామారెడ్డి,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలను భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటామని కామారెడ్డి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మోటూరు శ్రీకాంత్ గుప్తా అన్నారు.కామారెడ్డి పట్టణం లో ఉన్న ప్రతి ఓటర్లు కలిసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య,పట్టా బద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలకు మొదటి స్థానంలో ఉన్న వారి పేర్ల ముందు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,పార్టీ నాయకులు భూమేష్ యాదవ్,35 వ వార్డు ఇంచార్జ్ రజినీకాంత్ రావు,12వ వార్డ్ ఇంచార్జ్ గోపాలరావు,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు విపుల్ కాసర్ల రవీందర్, భోజన్న గారి రాజు పాటిల్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మహిళా మృతి..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 19** ప్రమాదవశాత్తు పరిశ్రమలో ఓ మహిళ చీర గొంతుకు చుట్టుకుని ఊపిరాడక చనిపోయిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై సత్య కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.......లక్ష్మీగూడలో నివాసముండే అనిత (30) మహేష్ లకు 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అప్పటినుంచి పొట్టకూటి కోసం ఇద్దరూ కాటేదాన్ పారిశ్రామిక వాడలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. కాటేదాన్ లోని కమల్ ఫుడ్ ఫ్యాక్టరీలో స్వీపర్ గా పనిచేస్తున్న అనిత బుధవారం పరిశ్రమలో చెత్తను శుభ్రం చేస్తున్న సమయంలో మిషన్ బెల్ట్ లో అనిత చీర గొంతుకు చుట్టుకోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే చనిపోయింది.కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే అనిత మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.కమల్ ఫుడ్ పరిశ్రమపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు నష్టమే





**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత..**
**కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు..**
**బీజేపీ,కాంగ్రెస్ మిలాఖత్ అయ్యాయి..**
**తిరిగి బీఆర్ఎస్ వైపు చూపు..**
**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,యువ నాయకులు కార్తీక్ రెడ్డి,లు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి,లు అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వివరించారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కు చెందిన 200 మందికి పైగా కాంగ్రెస్,ఎంఐఎం పార్టీ నాయకులు సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి,ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,దీంతో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని వారు అన్నారు.ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క పథకాన్ని కూడా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందనని విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ,వరి తదితర పంటలకు రూ.500 బోనస్, రైతు బంధు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు వీటి గురించి పట్టించుకోలేదని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారం చేపట్టాక రాష్ట్రం అధోగతి పాలు అయ్యిందని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారము,సంక్షేమము దారి తప్పిందని ప్రజలు తిరిగి బీఆర్ఎస్ లో చేరడానికి సుముఖంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలతో సెల్ఫ్ గోల్ చేసుకుంటుందని,చేతకాక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీపై లేనిపోని ఆరోపణలకు పాల్పడుతుందని మండిపడ్డారు.ప్రజలు విజ్ఞులని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ,నోముల రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, సర్వర్, వహాజ్, ఫారుక్, మోహిన్, రవి,ఈశ్వర్,వెంకటేష్,రాజు,చిరంజీవి,రాజ్ కుమార్,అశోక్ కుమార్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేట మండల పరిధిలో రైతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను చేరువ చేయడంలో వ్యవసాయ అధికారి రాజ నారాయణ చొరవ చూపుతున్నారు.దీంతో స్థానికంగా రైతులు ఏ రకమైన పంటను వేస్తున్నారు,అందుకు సంబంధించిన నివేదికలు, చేపట్టాల్సిన కార్యాచరణపై సూర్యరేఖ ప్రతినిధితో చర్చించారు.ఈ మేరకు సూర్య రేఖ ప్రతినిధితో ఇంటర్వ్యూ

**రామాయంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ)**

**ప్రశ్న: రామాయంపేట మండల వ్యాప్తంగా ఇప్పటివరకు రైతు భరోసా ఎంతమంది రైతులకు పంపిణీ చేశారు?**

**జవాబు :** ఇప్పటి వరకు 10478 మంది రైతులకు సుమారుగా రూ.6,89,96,289 డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

**ప్రశ్న : మండలంలో ఎంత మంది రైతులకు రుణమాఫీ అయినది?**

**జవాబు :** రుణమాఫీలో భాగంగా నాలుగు విడతల్లో4891 మంది రైతులకు రూ.37.62 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది.

**ప్రశ్న : డిజిటల్ క్రాఫ్ సర్వే అనగా ఏమిటి ఇది ఏఏ గ్రామాల్లో జరుగుతుంది?**

**జవాబు :** పంటలను నమోదు కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా రైతులు వేసిన పంట వివరాలను సర్వే నంబర్ వారీగా విస్తీర్ణాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేయడం జరుగుతుంది. రామాయంపేట కాట్రియాల దొంగల ధర్మారం అక్కన్నపేట గ్రామాల్లో ప్రతి గ్రామంలో 2000 ఎకరాలను ఈ డిజిటల్ క్రాఫ్ విధానం ద్వారా నమోదు చేయడం జరుగుతుంది.

**ప్రశ్న : యాసంగి పంటలకు సంబంధించిన ఎరువుల లభ్యత ఏ విధంగా ఉంది ?**

**జవాబు :** ఈ యాసంగి సీజన్ కు సంబంధించిన అన్ని రకాల ఎరువులను ప్రణాళిక ప్రకారం ప్రాథమిక సహకార సంఘం కేంద్రాల ద్వారా,ప్రైవేటు ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు తగినంత ఎరువుల పరిమాణం



అందుబాటులో ఉంది.

**ప్రశ్న: ప్రస్తుత తరుణంలో వరి పంట సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించండి ?**

**జవాబు :** ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశలో ఉంది.చిరు పొట్ట ప్రారంభ దశలో కాండం తొలచు పురుగు ఉధృతి నివారణ కోసం కార్టఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాల్సి ఉంటుంది.అగ్గి తెగులు నివారణ కోసం ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాల్సి ఉంటుంది.

## శివాజీ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన చేసిన సింగీతం గ్రామ శివాజీ యూత్ సభ్యులు



**ఆందోల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** దుర్గాభవాని మాత మందిరం నుంచి భారీ బైక్ ర్యాలీతో భారీ నినాదాలతో ఊరేగింపుగా గ్రామంలోని నూతన శివాజీ విగ్రహం వరకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన నూతన విగ్రహ ఆవిష్కరణ బర్దిపురం దత్తాత్రి మహారాజ్,మల్లన్న గట్టు మహారాజ్, ధనసిరి మహారాజ్ ఇందూర్ మహారాజ్,జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన చేపట్టారు.విగ్రహ ప్రతిష్టాపనకు కులమతాలకతీతంగా భారీ సంఖ్యలో శివాజీ యూత్ సభ్యులు హిందు వాహిని భజరంగ్దళ్ మండలంలోని వివిధ గ్రామాల భక్తులు రూ.5 వేల చొప్పున రూ.10 వేల చెప్పుతున్న విరాళాలు అందించి సహకరించారు.వారికి శివాజీ యూత్ అధ్యక్షులు రవికుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ప్రత్యేకంగా మైనార్టీ యువ నాయకుడు అయిన మక్సూద్ రూ.50 వేల మెట్ల గురించి ఇవ్వడం చాలా సంతోషకరమని,శివాజీ యూత్ అధ్యక్షుడు సంతోషం వ్యక్తం చేశారు.వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్,రైకోడ్ మండల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్,మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్,అందోల్ గొల్ల కురుమ,గౌరవ సంఘం అధ్యక్షులు రాజు కురుమ,జంగి విట్టల్ రెడ్డి,మక్సూద్ మియా,రఫిక్, వీరేష్, బాలయ్య,యాదగిరి,అనిల్ చారి,అనిల్ రావణ్,మోహన్ రావణ్,రాయికోడ్ మండలం బీజేపీ అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్,హస్నాబాద్ తాజా మాజీ సర్పంచ్ పుర్ర హనుమంతు,కర్చల్ మహిపాల్ రెడ్డి,వివిధ గ్రామాల అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.


## చత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా ర్యాలీ..





**శివంపేట,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండల పిల్లుట్ల గ్రామంలో చత్రపతి శివాజీ 395వ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.భారతదేశం గర్వించదగ్గ చత్రపతి శివాజీ మహారాజ్ మహావీరుడు రాయగడ్డు రాజధానిగా సొంత రాజ్యాన్ని స్థాపించాడు.రాజు కావడానికి తగు అర్హతలు లేవని బ్రాహ్మణులు ఈసరించిన అవమానించిన అందుకు కృంగిపోకుండా పట్టుదలతో పోరాడి పరిపాలన పగ్గాలు చేపట్టాడు.కేవలం రాజుగా పేరు తెచ్చుకోవడం కాదు ప్రజలలో హృదయాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ నిలుపుకునే స్థానాన్ని సంపాదించుకున్నాడు. మహారాజ్ వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతుల పక్షాన నిలిచిన వీరుడు తన రాజ్యంలో మహిళలకు రక్షణ కల్పించాడు. 1630 ఫిబ్రవరి 19వ తారీఖున వైశాఖ మాస శుక్లపక్ష తదినాడు పూణే జిల్లాలోని జొన్నార్ పట్టణం దగ్గర గల శివనేర్ కోటలో జిజియా బాయ్,షాహాజులకు ముందు పుట్టిన వారు అందరూ మృతి చెందగా ఆమె పుట్టిన మూడో సంతానమే ఆమె పూజించే ఆరాధ్యదైవమైన శివయ్య పార్వతి అయిన జిజి భాయ్ ఆయనకు శివాజీ అని నామకరణం చేయడం జరిగింది. అలాగే తన చిన్నతనంలోనే విద్యాబుద్ధులు రామాయణం మహాభారతం లాంటి ఇతిహాసాలు పురాణాలు చెబుతు తన చిన్నతనంలోనే విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని మొగలాల్ సామ్రాట్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి మరాఠా సామ్రాజ్యాన్ని తెచ్చిన మహావీరుడు మహాశుధుడు మన భారతదేశానికి వన్నెతెచ్చిన మహా గొప్ప శాలి మన చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు.

## బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయి



**కామారెడ్డి,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీ,భారత రాష్ట్ర సమితి పార్టీలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు.బుధవారం కామారెడ్డి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు.ఆ రెండు పార్టీలు ఒకటయ్యాయని పార్లమెంటు ఎన్నికల లానే బిజెపికి బీఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇస్తుందని అన్నారు.ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దేవుడి పేరు చెప్పి భారతీయ జనతా పార్టీ ఓట్లు దండుకోవటం పొరపాటు అయిందని మండిపడ్డారు.కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.భారత రాష్ట్ర సమితి పదివేలలో 50 వేల ఉద్యోగాలు ఇస్తే కాంగ్రెస్ ఏడాదిలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు.విద్యావేత్తగా నరేందర్ రెడ్డికి నాలుగు ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్,కరీంనగర్,మెదక్ జిల్లాలపై అవగాహన ఉందని,బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల గణన సర్వే నిర్వహించామని అన్నారు. బీసీల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.బీసీలకు కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు,జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు

**- కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్**



**మందమర్రి,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు తరచూగా గైర్హాజరు అవుతూ నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ కోరారు.బుధవారం ఏరియాలోని కేకే 5 గనిపై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు,సకల సౌకర్యాలు ఉన్నాయన్నారు.కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని,సమస్యలను ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందన్నారు.కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి గైర్హాజరుకు సంబంధించి సర్కులర్ వచ్చిందని,దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు,ఉపరితల కార్మికులు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందన్నారు.గైర్హాజరు కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని,తరచూ విధులకు గైర్హాజరు కావడంతో మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయనీ ఆయన స్పష్టం చేశారు.అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన,ఒళ్ళు నొప్పులు ఉన్న కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళితే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ అటు వారి కుటుంబాలకు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.గైర్హాజరు కార్మికులు విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్,సంక్షేమ అధికారిని ఆకుల రవళి,కార్యాలయ సూపరిండెంట్ సముద్రాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట మండల కేంద్రంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**రామాయంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం స్థానిక చత్రపతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకుని చత్రపతి యువసేన అధ్యక్షులు కన్నాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లె జితేందర్ మాట్లాడుతూ..భారతదేశ గర్వించదగ్గ చత్రపతి శివాజీ మహారాజు మహావీరుడు రాయగడ్డం రాజధానిగా సొంత రాజ్యాన్ని స్థాపించాడు.రాజు కావడానికి తగు అర్హతలు లేవని బ్రాహ్మణులు ఈసరించిన అవమానించిన అందుకు కృంగిపోకుండా పట్టుదలతో పోరాడి పరిపాలన పగ్గాలు చేపట్టాడన్నారు.కేవలం రాజుగా పేరు తెచ్చుకోవడం కాదు ప్రజల హృదయాల్లో నిలుపుకునే స్థానాన్ని సంపాదించుకున్న మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతుల పక్షాన నిలిచిన వీరుడు తన రాజ్యంలో మహిళలకు రక్షణ కల్పించాడన్నారు.అలాగే తన చిన్నతనంలోనే విద్యాబుద్ధులు,రామాయణం మహాభారతంలాంటి ఇతిహాసాలు పురాణాలు చెబుతూ తన చిన్నతనంలోనే విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని మొగులాల్ సామ్రాట్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి మరాఠా సామ్రాజ్యాన్ని తెచ్చిన మహావీరుడు మహాసుధుడు మహా భారతదేశానికి వన్నెతెచ్చిన మహా గొప్ప శాలి మన చత్రపతి శివాజీ మహారాజ్ అనే అన్నారు.వేడుకల్లో భాగంగా యువత మండల కేంద్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్కే హైమద్,అస్నుద్దీన్,దోమకొండ చిన్న,శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం,చిన్న రాజు,వగ్గు శ్రీకాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ భావాన్ని చాటిన హిందూ ధర్మ రక్షకుడు శివాజీ..





## శివాజీ యువతరానికి ఆదర్శప్రాయం.. ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 19** నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి, బృందావన్ కాలనీ,అత్తాపూర్ చౌరస్తాలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ధైర్యానికి,ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పేర్కొన్నారు.సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ముస్లిం రాజు పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు.తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత,విస్తరణ కోసం బీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు.ఛత్రపతి శివాజీ ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు.భారతదేశం గర్వించదగ్గ చరిత్రను సృష్టించిన మహావీరుడని కొనియాడారు.హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు.యువత శివాజీ అడుగుజాడల్లో నలవాలని సూచించారు.యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు.యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు.ఛత్రపతి శివాజీ చిన్న నాటి నుంచి మొదటి గురువు అయిన తల్లి ద్వారా దేశభక్తి, ధైర్యసహాసాలు, పరమత సహనం,స్త్రీలపై గౌరవం, ప్రజలపై భక్తిభావం పెంపొందించుకున్నాడన్నారు. అంతేకాకుండా విలు విద్యలు గుర్రపుస్వారి,యుద్ధ నైపుణ్యాలు,ఆధ్యాత్మిక చింతన, రాజనీతి,సామాజిక సమానత్వంలో శివాజీకి ఎవరూ సాటిరారన్నారు. విదేశీ దురాక్రమణదారులు, మొగులాయిలు, సుల్తానుల పరిపాలన నుంచి దేశానికి విముక్తి కల్పించి హైందవ సామ్రాజ్యం స్థాపించిన మహనీయుడు అన్నారు.నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ,టి.ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, లక్ష్మారెడ్డి,సిద్ధం జగదీష్, ఖలీల్, రామకృష్ణారెడ్డి, శేఖర్, అనిల్,జగదీష్,శ్రీనివాస్,రాజు, నాగరాజ్, శ్రీలక్ష్మి,కే ఎస్ రెడ్డి,మదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పోరాటయోధుడు

- నిట్టు వెంకట్రావు



**కామారెడ్డి,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** చత్రపతి శివాజీ గొప్ప పోరాట యోధుడని ఆర్య క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు నిట్టు వెంకట్రావు అన్నారు.బుధవారం చత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని దేవునిపల్లిలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని నేటి యువత అలవర్చుకోవాలని అన్నారు.తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు దిశాలి రాజా నీతిజ్ఞుడు పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కృష్ణాజీ రావు,నారాయణరావు,లింగారావు,బాలాజీ రావు,కిషన్ రావు,గంగాధర్ రావుతో పాటు పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**రామయంపేట,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్థానిక చత్రపతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి పురస్కరించుకొని చత్రపతి యువసేన అధ్యక్షులు కన్నాపురం కృష్ణా గౌడ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం,మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు,బిజెపి నాయకులు శంకర్ గౌడ్,అవినాష్ రెడ్డి,చత్రపతి యువసేన సభ్యులు నవాత్ మహేష్,దోమకొండ రాములు,దోమకొండ చిన్న శ్రీనివాస్,ఎనిశెట్టి అశోక్,బొందుగుల రాజు,సర్వేయర్ బాలు, చింతల శేఖర్,యస్ కే హైమద్,హస్నోద్దీన్,శ్రీకాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు



**తుర్కయంజాల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి సందర్భంగా తుర్కయంజాల్ శివాజీ చౌక్ నుంచి బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రొక్కం సత్తిరెడ్డి, రాగన్నగూడ, మన్నెగూడ గ్రామాల మీదుగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల హృదయాలలో స్థానాన్ని సంపాదించుకున్న మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్, రైతుల పక్షాన నిలిచిన వీరుడు తన రాజ్యంలో మహిళలకు రక్షణ కల్పించాడన్నారు. సామ్రాట్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మరాఠా సామ్రాజ్యానికి తెచ్చిన మహా వీరుడు మహాశుధాతుడు, మహా గొప్ప శాలి మన చత్రపతి శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ళ రమేష్, మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్, గోపీనాథ్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, కొలన్ రవీందర్ రెడ్డి, విశాల్ గౌడ్, గుండా కృష్ణ, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సహకార విద్యా శిక్షణలో హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ బ్యాంకు అధ్యక్షులు డైరెక్టర్లు సీనియర్ ప్రధాన కార్యాలయం పరిశీలన



**తుర్కయంజాల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** సహకార విద్య,శిక్షణలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ బ్యాంక్ అధ్యక్షులు,డైరెక్టర్లు,సీనియర్ సిబ్బంది బుధవారం సంఘంను సందర్శించి సంఘం అధ్యక్షులు టేస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యని మర్యాద పూర్వకంగా కలిసి సంఘ సభ్యులకు అందించే సేవలు సంఘ అభివృద్ధికి కొరకు చేపట్టిన చర్యలు,పనివిధానం పలు విషయాల గురించి తెలుసుకోవడం జరిగింది. అనంతరం సంఘ బ్రాంచీలు బిఎన్ రెడ్డి నగర్,కోహెడలోని సంఘ గోదాంలు సందర్శించారు.సంఘ అబివృద్ధిని చూసి సంఘ అధ్యక్షులవారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ ఫ్యాకల్టీ సిటిఐ,శైలజ ఏజీఎం డీసీసీబీ, హిమాచల్ ప్రదేశ్ డెలిగేట్స్ జీబి శర్మ,శక్తి చంద్ ఠాకూర్,ప్రేమ్ కంషల్,సంఘ సెక్రెటరీ వై.రాందాస్,సంఘ సిబ్బంది,ఖాతాదారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీజేవైఎం నేతలు

### సీసీ రోడ్లతో గ్రామానికి మహర్దశ
### సీసీ రోడ్లను పరిశీలించిన బీజేవైఎం నేతలు



**యాచారం,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నూతనంగా సిసి రోడ్లు నిర్మాణం చేపట్టారు.బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి సీసీ రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు.గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి,మాజీ ఎంపీపీ కొప్పు సుకన్యా భాష కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడారి జంగయ్య యాదవ్,బొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**బండ్లగూడ,ఫిబ్రవరి 19** కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం గురువారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ,ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ,ఎన్నారై టౌన్షిప్,రాధా రియాలిటీ, వివేకానందకాలనీ,యాదాద్రికాలనీ,ఓంనగర్ కాలనీ, ఎస్ఎంఎం ఎంక్లేవ్ 1,2, సియల్ విల్లాస్,పూజా విల్లాస్,రాక్ చర్చ్,కృతి విల్లాస్ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం,నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర




**నిజాంపేట,ఫిబ్రవరి19(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పూరవీధుల గుండా తిరుగుతూ శోభ యాత్ర చేపట్టారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ...హైందవ సాంప్రదాయానికి హిందుత్వాన్ని పెంపొందించడానికి ఆయన కృషి మరువ లేనిదని, భారతదేశంలో హిందుత్వం విస్తరించేలా ఆయన చేసిన పోరాటం గొప్పదని ఆయన చేసిన త్యాగాన్ని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ సభ్యులు రఘు గౌడ్, మధు గౌడ్,సంజయ్, ఉదయ్,కిరణ్, భరణిగౌడ్, సాగర్, మావురం రాజు,బండారి ప్రశాంత్, చంద్రకాంత్ గౌడ్ బండారి సిద్ధ రాములు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులను ఉచితంగా పంపిణీ

### కాటేపల్లి రాఘవేందర్ రెడ్డి


**తుర్కయంజాల్,ఫిబ్రవరి19(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు,వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ కాటేపల్లి రాఘవేందర్ రెడ్డి సుమారు రూ.30వేలతో క్రీడా దుస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నారులు శారీరక, మానసిక దృఢత్వం సాధించి చదువులోనూ,క్రీడాల్లోనూ అన్నిరంగంలో రాణించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి బాయ్,




ఉపాధ్యాయులు దన్నె రాజు,లక్ష్మణ్,గోపాల్ రెడ్డి, కొండయ్య, ఉమా మహేశ్వరి,రాధామాధవి,గణేష్,అమర్ సింగ్, చంద్రమోహన్,బుడ్డా వెంకటేష్,యాదయ్య,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ ఉత్సవ సమితి నిర్వహించిన ర్యాలీలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి,భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.కన్నాల శివాంజనేయ విగ్రహం నుండి బజార్ ఏరియా మీదుగా శోభాయాత్ర కొనసాగింది.ఈ కార్యక్రమంలో రాచర్ల సంతోష్,మద్దెర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# కూలీ సినిమాలో పూజా హెగ్డే

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన వేట్టయన్ సినిమా అక్టోబర్ 10న విడుదలైంది. దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా నిర్మించింది. ఈ సినిమాలో రజనీకాంత్ సరసన మలయాళ నటి మంజు వారియర్ నటించింది. క్రైమ్ అండ్ యాక్షన్ కథాంశంతో ఈ చిత్రం తమిళం, మలయాళం, తెలుగు, కన్నడ, హిందీ భాషలలో విడుదలైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమా తర్వాత రజనీకాంత్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ చిత్రంలో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శృతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్, చౌవిన్ షాహిర్ తదితరులు నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమానుంచి విడుదలైన పోస్టర్స్ సినిమా పై అంచనాలు పెంచేసింది. ఈ సినిమా మొదటి దశ షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ఈ సినిమా తదుపరి దశ షూటింగ్ జరుపుకుంటుంది ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ లో మరో ముద్దుగుమ్మ కూడా చేరిందని తెలుస్తోంది. ఓ స్టార్ హీరోయిన్ కూలి సినిమాలో స్పెషల్ సాంగ్ చేయనుందని టాక్ వినిపిస్తుంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ బుట్టబొమ్మ పూజాహెగ్డే. కూలి సినిమాలో పూజాహెగ్డే . కూలి సినిమాలో పూజాహెగ్డే స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేయనుందని తెలుస్తుంది. స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న పూజా హెగ్డే గతంలోను స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేసింది. రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడు సూపర్ స్టార్ తో డాన్స్ చేయనుందని తెలుస్తుంది. గతకొంత కాలంగా పూజకు బ్యాడ్ టైమ్ నడుస్తుంది.ఈ అమ్మడు చేసిన సినిమాల్ని ప్రేక్షకులను నిరాశపరిచాయి. రీసెంట్ గా చేసిన దేవ్ సినిమా కూడా బోల్తా కొట్టింది. దాంతో సూపర్ స్టార్ సినిమాలో స్పెషల్ సాంగ్ కు ఒప్పుకుందని తెలుస్తుంది.



# రాజమౌళికి రష్మి ప్రపోజ్ ?

యాంకర్ రష్మీ గౌతమ్ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ప్రేమలో పడ్డారు. రష్మీ అయితే ఓ అడుగు ముందుకేసి తనతో కలిసి డ్యుయెట్ కూడా పాడేసింది. కాకపోతే అది కలలో! ఇదంతా రీల్ లైఫ్‌లో జరిగింది. వీరిద్దరి ప్రేమకహానీకి సంబంధించిన సన్నివేశం క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రష్మీ గౌతమ్ యాంకర్ అవడానికి ముందు సీరియల్స్ చేసింది. యువ సీరియల్‌లో ప్రధాన పాత్రలో నటించింది. ఇదే ధారావాహికలో రాజమౌళి కూడా అతిథి పాత్ర చేసినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన క్లిప్‌ను నెట్టింట వదిలారు. అందులో ఏముందంటే.. రష్మీ తన స్నేహితురాలితో కలిసి ఓ కెఫెలో కూర్చుంది. ఇంతలో రాజమౌళి అక్కడకు వస్తాడు. అది చూసిన రష్మీ ఫ్రెండ్.. ఇన్నిరోజులు నీకు ఫోన్ చేస్తోంది రాజమౌళియా? అని అడుగుతుంది. అటు రష్మీ మాత్రం తనతో ఇన్నాళ్లూ కబుర్లాడింది రాజమౌళి అని తెలిసేసరికి గాల్లో తేలుతుంది. జింతాత జితా జితా పాటకు తనతో కలిసి స్టెప్పులేస్తున్నట్లు కలగంటుంది. వెంటనే తేరుకుని తన ఫ్రెండ్‌ను అక్కడినుంచి పంపించేస్తుంది.




**అంకుల్ అయ్యుంటే..**

ఇంతలో జక్కన్న.. రష్మీ దగ్గరకు వస్తాడు. ఆమె సంతోషంతో.. నేనిదంతా నమ్మలేకపోతున్నాను. ఇన్నిరోజులు నాతో మాట్లాడుతుంది మీరా? అని అడుగుతుంది. అందుకు జక్కన్న రోజులు కాదు గంటలు.. అరగంటకోసారైనా మాట్లాడాలిగా అని డైలాగ్ వదులుతాడు. నేను అంకుల్ అయ్యుంటే ఏం చేసేవాడివని ప్రశ్నించగా పర్లేదు, నేను ఆంటీనయ్యేదాన్ని అని రష్మీ రిప్లై ఇచ్చింది. త్వరగా వెళ్లిపోవాలని రాజమౌళి అంటే అప్పుడే వెళ్లాలా అని అతడి చేయి నిమురుతుంది.


**రాజమౌళికి ప్రపోజ్ చేసిన రష్మీ**

ఏంటో చెప్పమని ఆరా తీస్తే రష్మి కనురెప్పలు టపాటపా కొడుతుంది. అది అర్థం చేసుకోలేని రాజమౌళి కళ్లు మండుతున్నాయా? అని అడుగుతాడు. దీంతో హీరోయిన్ కోపంతో ఊగిపోతూ షటప్.. దానర్థం ఐ లవ్యూ... నీక్కూడా తెలీదా? అని అరిచేస్తుంది. ఇది చూసిన జనాలు ఇదెప్పుడు జరిగిందని ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కళాకారుడే.. రష్మిది చిన్న వయసు కాదన్నమాట.. ఇదెక్కడి కాంబినేషన్‌రా మావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. కింగ్ నాగార్జున.. 2007లో యువ సీరియల్ నిర్మించారు. ఇందులో రష్మీ ప్రధాన పాత్రలో నటించింది.

# పాతికేళ్ల తర్వాత కలుస్తున్న 'వాలి' జంట



అజిత్ కెరీర్ ని మలుపు తిప్పిన సినిమాల్లో వాలి ప్రధానమైంది. దర్శకుడు ఎస్జె సూర్య ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన బ్లాక్ బస్టర్ కూడా ఇదే. తమిళంలోనే కాక తెలుగులోనూ సూపర్ హిట్ కొట్టింది. అన్నదమ్ములుగా ఒక నెగటివ్ ఒక పాజిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ని అజిత్ పోషించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. బావ కళ్ళలో పడి నలిగిపోయే హీరోయిన్ గా సిమ్రాన్ కూడా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చింది. దేవా పాటలు మ్యూజిక్ లవర్స్ ని ఊపేశాయి. తర్వాత ఈ ఇద్దరు ఉన్నయ్ కోడు ఎన్నై చేశారు కానీ అది ఫ్లాప్ అయ్యింది. నవీన్ వద్దే పెళ్లి రీమేక్ అవళ్ వరువాళా మంచి విజయం సాధించింది. ఇదంతా పాతికేళ్ల క్రితం నాటి ముచ్చట. తర్వాత అజిత్, సిమ్రాన్ కలయికలో సినిమా రాలేదు. మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత తెరమీద కలవబోతున్నట్టు చెన్నై అప్డేట్. ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీలో సిమ్రాన్ కో స్పెషల్ క్యామియో ఇచ్చారట. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపుగా లాకైనట్టే. అజిత్ కు వీరాభిమాని అయిన ఆధిక్ కు వాలి ఫేవరెట్ మూవీ. అందుకే ఆ కాంబోని ఈ రూపంలో అయినా రిపీట్ చేయాలనే ఉద్దేశంతో స్పెషల్ ఎపిసోడ్ డిజైన్ చేశాడట. సపోర్టింగ్ ఆర్టిస్టుగా మారిపోయిన సిమ్రాన్ తో అజిత్ కు ఎలాంటి సీన్లు ఉండబోతున్నాయో. ఏప్రిల్ 10 విడుదల కాబోతున్న గుడ్ బ్యాడ్ అగ్లీ మీద అభిమానులు విపరీతమైన అంచనాలు పెట్టుకున్నారు. విడాముయార్చి (పట్టుదల) తీవ్రంగా నిరాశ పరచడంలో పుష్ప నిర్మాతలు బ్లాక్ బస్టర్ ఇస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నారు.



# 'మజాకా' నుండి వచ్చిన మాస్ డాన్స్ నంబర్

సందీప్ కిషన్ నటించిన 'మజాకా' మూవీ శివరాత్రి కానుకగా ఈ నెల 26న జనం ముందుకు రాబోతోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో దీనిని అనిల్ సుంకరతో కలిసి రాజేశ్ దండా నిర్మిస్తున్నాడు. రీతువర్మ హీరోయిన్. రావు రమేశ్, అన్షు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ మూవీకి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుందని, హెల్తీ కామెడీతో అన్ని వర్గాలను అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా 'మజాకా' మూవీని నుండి 'పగిలి' అనే మాస్ డాన్స్ నంబర్ ను రిలీజ్ చేశారు. ఈ సినిమాకు లియోన్ జేమ్స్ స్వరాలు సమకూర్చాడు. కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాటను మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పాడారు. ఈ సాంగ్ లో సందీప్ కిషన్ ఎనర్జిటిక్ మాస్ డాన్స్ మూమెంట్ అదిరిపోతాయని మేకర్స్ చెబుతున్నారు. మ్యాసీవ్ అండ్ వైబ్రెంట్ సెట్స్ లో ఈ పాటను శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో చిత్రీకరించారు. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన ఫస్ట్ సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్, సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. ఈ చిత్రానికి కథ, కథనం, సంభాషణలు: ప్రసన్నకుమార్ బెజవాడ

# బుచ్చిబాబుకు అంత నమ్మకం ఏంటో..



గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు కాంబినేషన్‌లో ఆర్‌సీ 16 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! జాన్వీ కపూర్ హీరోయిన్. తాజాగా నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'బాపు' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బుచ్చిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ సినిమాపై ఆయన ఆసక్తికర కామెంట్ చేశారు. "మా నాన్న చాలా కష్టపడి మమ్మల్ని పెంచారు. ఆయన మా నుంచి భౌతికంగా దూరమై ఏడాది అవుతోంది. 'ఉప్పెన' సినిమా విడుదల సమయంలో ఆయన చేసిన పని ఇంకా గుర్తుంది. థియేటర్ గేట్ బయట నిలబడి 'సినిమా బాగుందా' అని వచ్చిన వారందరినీ అడిగేవారట. ఆయన సినిమా కూడా చూడకుండా థియేటర్‌కు వచ్చిన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నేను ప్రస్తుతం తీస్తున్న రామ్‌చరణ్ సినిమా బాగుందా అని ఎవరినీ అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది కచ్చితంగా హిట్ అవుతుంది" అని చెప్పారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోను ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇటీవల శంకర్ దర్శకత్వంలో చరణ్ హీరోగా వచ్చిన భారీ చిత్రం గేమ్ ఛేంజర్ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అభిమానులు ఆరర్‌సీ 16పై అంచనాలె పెంచుకున్నారు. 'బాపు' ఈవెంట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. "తెలుగు ఆడియన్స్ చాలా మంచివాళ్లు. సినిమా బడ్జెట్‌ను చూడరు. కథ బాగుంటే కచ్చితంగా హిట్ చేస్తారు. ఈ సినిమా కూడా హిట్ కావాలని కోరుకుంటున్నాను. నేను తండ్రి అయిన తర్వాత ఆ గొప్పతనం తెలిసి వచ్చింది" అని అన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,